# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030/31, 29704032

# దెబోరా స్వరం

సంపుటి : 11 సంచిక : 1 | జనవరి - ఫిబ్రవరి 2018 | విడి ప్రతి వెల రూ. 5/-


హృదయ పరీక్ష శీర్షికనుండి...

## 15. అసూయ



జాయ్ చెరియన్

**సంపాదకురాలి కలమునుండి...**

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో శుభములు.

దేవుడు ద్వేషించే పాపములలో **'అసూయ'** కూడ ఒకటి. అసూయవలననే కుటుంబములు పాడవడము, బాంధవ్యములు అంతరించి పోవడము సంఘములు చీలిపోవడము జరుగుతున్నాయి. అసూయవలన హత్యలుకూడా చేస్తారు. అసూయ అనేది శరీరకార్యము. అసూయ మనలో ఉంటే అది ప్రాణాత్మ దేహములను క్షీణింపజేస్తుంది. రాబందులు లేక క్రూర పక్షులు మృతదేహమును ఏవిధముగా తినేస్తాయో అసూయ, ఈర్ష్య, ఓర్వలేనితనము వంటివి నీ హృదయంలో ఉంటే నీ ప్రాణాత్మ దేహములను నశింపజేస్తాయి. పరిశుద్ధ గ్రంథములో దీనికి నిదర్శనముగా ఎన్నో వాక్యభాగములున్నాయి. అసూయ నీలో ఉంటే అది నీకే కీడు తెస్తుంది. గనుక నీ హృదయంలోనుండి అసూయను తొలగించుకోవాలి.

**"దౌర్భాగ్యమునుగూర్చి యేడ్చుటవలన మూఢులు నశించెదరు. బుద్ధిలేనివారు అసూయవలన చచ్చెదరు."** – యోబు 5:2

కొందరు లారీలమీద 'నన్ను చూచి ఏడవకురా' అని వ్రాసికుంటారు. ఇతరులను చూచి అసూయపడేవారు, ఏడ్చేవారు బుద్ధిహీనులతో సమానము. వారిలోని అసూయే వారిని సంహరిస్తుంది.

శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు – యేసుప్రభువుపై అసూయతో మండిపడ్డారు. ఏలాగైనా యేసు ప్రభువును చంపాలని ప్రయత్నించారు. ఎందుకంటే యేసుప్రభువు బోధలు వినడానికి జనులు తండోపతండములుగా వస్తున్నారు. రోగులు బాగవుతున్నారు. దయ్యము పట్టినవారు విడిపింపబడుతున్నారు. అనేకమైన సూచక క్రియలు మహత్కార్యములు జరిగించడము చూచి అసూయతో యేసుప్రభువును అడ్డుతొలగించుకోవాలని ఆయనను అంతమొందించాలని కుట్ర పన్నారు. శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులకు ఒకరంటే ఒకరికి పడదు గాని ప్రభువును చంపడానికి విరోధులంతా ఏకమై యేసుప్రభువులో ఏ నేరము దొరుకుతుందా అని ప్రయత్నిస్తున్నారు.

**"కాబట్టి జనులు కూడి వచ్చినప్పుడు పిలాతు – నేనెవనిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అని వారిని అడిగెను. ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి యుండెను."** – మత్తయి 27:17,18

**"ప్రధానయాజకులు అసూయచేత యేసును అప్పగించిరని పిలాతు తెలిసికొని – నేను యూదుల రాజును మీకు విడుదల చేయగోరుచున్నారా? అని అడిగెను."** – మార్కు 15:9,10

యేసు ప్రభువులో పిలాతు ఏ నేరము కనుగొనలేదు. కేవలము అసూయచేతనే ప్రధానయాజకులు, శాస్త్రులు, పరిసయ్యులు, జనులు అతనికి అప్పగించారని గ్రహించి, నేను యేసును విడుదల చేయాలా? అని అడుగుతాడు. కాని సిలువవేయుమని జనులు కేకలు వేసినందున పిలాతు యేసు ప్రభువును సిలువకు అప్పగిస్తాడు. అసూయతో ప్రభువును సిలువకు అప్పగించారు. అసూయ అనేది అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ ఉంది. ఆదికాం. 4వ అధ్యాయములో అసూయచేత కయీను – హేబెలును చంపివేశాడు. హేబెలు, కయీను ఇద్దరూ సొంత సహోదరులు. హేబెలు అర్పణను దేవుడు అంగీకరించి కయీను అర్పణను లక్ష్యపెట్టడు. అప్పుడు కయీనుకు హేబెలుమీద అసూయ కలిగి కోపముతో అతనిని చంపివేశాడు. ఈర్ష్య, అసూయ హత్యకు దారితీసింది. పాపము ఎప్పుడూ ఒంటరిగా రాదు. పాపము వెంబడి పాపము చేయవలసి వస్తుంది. కాబట్టి విశ్వాసి ఎంతో జాగ్రత్తగా హృదయమును కాపాడుకోవాలి. నీలో ఉన్న అసూయ, ఈర్ష్య, పగ, ద్వేషము తొలగించుకొని యేసురక్తముద్వారా కడుగబడి పవిత్రపరచబడాలి.

ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి దేవుడు మోషే అహరోనులను ఏర్పరచుకుంటాడు. దేవునిచేత ఏర్పరచబడిన నాయకులను ప్రేమించాలి, గౌరవించాలి. వారికి సహకరించాలి గాని ఇశ్రాయేలు ప్రజలు – మోషే అహరోనులమీద అసూయపడ్డారు. అందుకు దేవుని ఉగ్రత వారిపైకి దిగింది. భూమి నెరవిడిచి దాతాను, అబీరాములను మ్రింగివేసింది. అందుకే దేవునిచేత ఏర్పరచబడిన నాయకులకు విరోధముగా మాట్లాడటము, వారిమీద అసూయపడటము నాశనమునకు దారితీస్తుంది.

**"వారు తమ దండు పాళెములో మోషేయందును యెహోవాకు ప్రతిష్ఠితుడైన అహరోనునందును అసూయపడిరి. భూమి నెరవిడిచి దాతానును మ్రింగెను అది అబీరాము గుంపును కప్పివేసెను. వారి సంఘములో అగ్ని రగిలెను దాని మంట భక్తిహీనులను కాల్చివేసెను."**

– కీర్తనలు 106:16–18

దేవుడు అభిషేకించినవారిని ముట్టుకోవడానికి భయపడాలి. అసూయ

సాతాను కార్యము. కొన్ని సందర్భములలో దైవజనులు, దేవుని సేవకులు కూడ తోటి దైవజనులమీద అసూయపడుతారు. నీమీద అసూయపడే వారిని ద్వేషించవద్దు. వారికొరకు ప్రార్థించాలి. మోషే సహోదరి అయిన మిర్యాములో అసూయ ప్రవేశించి మోషేకు విరోధముగా మాట్లాడినప్పుడు ఆమెకు దేవుని శిక్ష కలిగింది. తెల్లని హిమము వంటి కుష్ఠు ఆమెకు సోకింది. కాని మోషే ప్రార్థించినప్పుడు దేవుడు మిర్యామును స్వస్థపరచాడు. (వాక్యభాగము సం.కాం. 12:1-16)

**"వారు - మోషేచేత మాత్రమే యెహోవా పలికించెనా? ఆయన మా చేతను పలికింపలేదా? అని చెప్పుకొనగా యెహోవా ఆ మాటవినెను."**

- సంఖ్యాకాం. 12:2,3

మిర్యాము తన సొంత సహోదరుడైన మోషేమీద సణిగి కుష్ఠు తెచ్చుకుంది. మనము ఒక మంచి కార్యము జరిగించుటకు నిలబడినప్పుడు మన కుటుంబస్థులే మనమీద అసూయపడతారు; మనకు విరోధముగా మాట్లాడుతారు. కాని నీవు అటు ఇటు చూడకుండ విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపు చూస్తు ఈ పందెపు రంగములో ఓపికతో పరుగెత్తాలి.

తండ్రియైన యాకోబు చిన్న కుమారుడైన యోసేపును ఎక్కువగా ప్రేమించడము చూచి అతని సహోదరులు అతనిమీద అసూయపడతారు. అసూయచేత సొంత సహోదరులే యోసేపును గోతిలో త్రోసివేస్తారు. కాని దేవుడు యోసేపును గోతినుండి లేవనెత్తి ఐగుప్తు దేశమంతటికి అధికారిగా సింహాసనముమీద కూర్చోబెట్టాడు. యోసేపును దేవుడు ఎంతగానో హెచ్చించాడు. అసూయపడిన సహోదరులు కరవుతో బాధపడుతున్నప్పుడు వారిని ఆదరించి వారికి ఆహారధాన్యమును ఇస్తాడు. నిన్ను తృణీకరించిన వారందరు వచ్చి నీ పాదములమీద సాగిలపడే రోజు తప్పకుండా వస్తుంది. అన్నింటికి తగిన సమయముంటుంది. కనుక నీమీద అసూయపడేవారిని ద్వేషించక వారిని ప్రేమించి వారికొరకు ప్రార్థించాలి. యోసేపు తన అన్నలు చేసిన కీడును మనసులో పెట్టుకోలేదు. వారు కరవుతో అలమటిస్తున్నప్పుడు వారికి సహాయము చేశాడు. ఆదికాం. 37 నుండి 47 అధ్యాయము వరకు చదివినట్లయితే ఈ విషయములన్నీ గమనించగలము.

రాజైన సౌలు దావీదును చూచి అసూయపడతాడు. దావీదు ఫిలిష్తీయుడైన గొల్యాతును హతమార్చినప్పుడు; స్త్రీలు - సౌలు వేలకొలది దావీదు పదివేల కొలది శత్రువులను హతము చేశారని సంతోషముతో పాటలు పాడుతారు. సౌలు ఆ రోజునుండి దావీదుమీద కన్నెర్ర చేస్తు విషపుచూపు కలిగియున్నాడు.

**"దావీదు ఫిలిష్తీయుని హతముచేసి తిరిగి వచ్చినప్పుడు, స్త్రీలు ఇశ్రాయేలీయుల ఊళ్లన్నిటిలోనుండి తంబురలతోను సంభ్రమముతోను వాద్యములతోను పాడుచు నాట్యమాడుచు రాజైన సౌలును ఎదుర్కొనుటకై వచ్చిరి. ఆ స్త్రీలు గాన ప్రతిగానములు చేయుచు వాయించుచు - సౌలు వేలకొలదియు, దావీదు పదివేలకొలదియు (శత్రువులను) హతము చేసిరనిరి. ఆ మాటలు సౌలునకు ఇంపుగా నుండనందున అతడు బహుకోపము తెచ్చుకొని - వారు దావీదునకు పదివేలకొలది అనియు, నాకు వేలకొలది అనియు స్తుతులు పాడిరే; రాజ్యము తప్ప మరి ఏమి అతడు తీసికొనగలడు అనుకొనెను. కాబట్టి నాటనుండి సౌలు దావీదుమీద విషపుచూపు నిలిపెను."**

- 1 సమూ. 18:6-9

అలాంటి విషపుచూపులు మనలో ఉంటే తొలగించుకోవాలి. దేవుడు నిన్ను దీవించినప్పుడు ఇతరులు నీమీద అసూయపడతారు. అసూయ పరులు నీ కుటుంబములో, ఉద్యోగస్థలములో, సంఘములో ఉంటారు. అది సహజమే. దాంట్లో వింతేమీ లేదు. లోకరక్షకుడైన యేసు ప్రభువునే చూచి అసూయపడి చంపాలని ప్రయత్నించిన జనము నిన్ను, నన్ను వదిలిపెడతారా? అసూయ అనేది అనాదికాలము నుండే ఉంది. అసూయ సాతాను స్వభావము. అది విశ్వాసులకు తగదు గనుక అసూయను నీ హృదయంలోనుండి తొలగించుకోవాలి. నిన్ను చూచి అసూయపడేవారి ముందు దేవుడు నిన్నెంతగానో హెచ్చిస్తాడు. అసూయపరులకు శిక్ష తప్పదు.

**"ఇస్సాకు ఆ దేశమందున్నవాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలముపొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమక్రమముగా అభివృద్ధిపొందుచు వచ్చెను. అతనికి గొఱ్ఱెల ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహామును కలిగినందున ఫిలిష్తీయులు అతనియందు అసూయపడిరి."** - ఆదికాం. 26:12-14

**"అతని తండ్రియైన అబ్రాహాము దినములలో అతని తండ్రి దాసులు త్రవ్విన బావులన్నిటిని ఫిలిష్తీయులు మన్ను పోసి పూడ్చివేసిరి. ఆ రాత్రియే యెహోవా అతనికి ప్రత్యక్షమై - నేను నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను, నేను నీకు తోడైయున్నాను గనుక భయపడకుము; నా దాసుడైన అబ్రాహామును బట్టి నిన్ను ఆశీర్వదించి నీ సంతానమును విస్తరింప చేసెదనని చెప్పెను."** - ఆదికాం. 26:15,24

ఇస్సాకును మిక్కిలి గొప్పవాడగువరకు దేవుడు ఆశీర్వదించడము చూచి శత్రువులైన ఫిలిష్తీయులు అతనియందు అసూయపడ్డారు. దేవుడు నీకు తోడైయుండి నిన్ను ఆశీర్వదిస్తే మనుష్యులు అసూయపడినా, పండ్లు కొరికినా, కన్నెర్ర చేసినా, విషపుచూపులు చూసినా వారికేమీ లాభం ఉండదు. వారే నష్టపోతారు. దేవుడు ఇస్సాకుకు తోడైయుండుటను చూచి శత్రువులైన ఫిలిష్తీయులు ఇస్సాకుతో సమాధానపడతారు. మాకు ఏ కీడు చేయవద్దని బ్రతిమాలుతారు. అసూయపడినవారే సమాధానము కోరారు. శత్రువులనుకూడ దేవుడు నీకు మిత్రులుగా చేయగలడు.

లేయాను దేవుడు ఆశీర్వదించి సంతానమిచ్చినప్పుడు, రాహేలుకు సంతానము కలుగనందున లేయాను చూచి అసూయపడింది.

**"రాహేలు తాను యాకోబునకు పిల్లలు కనకపోవుట చూచి తన అక్కయందు అసూయపడి యాకోబుతో - నాకు గర్భఫలము నిమ్ము; లేనియెడల నేను చచ్చెదననెను."** - ఆదికాం.30:1

సంతానము కలుగకుంటే ప్రార్థన చేయాలి. దేవుని అడగాలి గాని అసూయ పడితే ఏమి లాభము. గర్భఫలము యెహోవా ఇచ్చు బహుమానము. గర్భము తెరచువాడు దేవుడే! అందుకే యాకోబు - గర్భఫలము ఇవ్వడానికి నేను దేవుని స్థానములో ఉన్నానా? అని అంటాడు. అప్పుడు రాహేలు అసూయపడుట మాని దేవుడైన యెహోవాకు మొఱ్ఱపెడుతుంది. దేవుడు రాహేలును జ్ఞాపకము చేసికొని సంతానమనుగ్రహిస్తాడు.

**"దేవుడు రాహేలును జ్ఞాపకము చేసికొని ఆమె మనవి విని ఆమె గర్భము తెరిచెను."** - ఆదికాం.30:22

దేవుని దగ్గరనుండి మేలు ఆశీర్వాదము పొందాలంటే ప్రార్థించు. అసూయపడితే నీవే క్షీణించిపోతావు.

**"సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము మత్సరము ఎముకలకు కుళ్లు."** - సామెతలు 14:30

అసూయ, మత్సరము నీలో ఉంటే నీ ఎముకలు కుళ్లిపోతాయి. దానివలన ప్రయోజనమేమీలేదు. కాబట్టి అసూయను, మత్సరమును నీ హృదయములోనుండి తొలగించుకొని సాత్వికమైన మనస్సుతో ప్రార్థన చేయాలి. అది నీకు జీవము కలుగజేస్తుంది.

**ఉదా:** ఒక ద్రాక్ష తీగ మరియు ముళ్లపొద ఇలా మాట్లాడు కుంటున్నాయట. ద్రాక్ష తీగ ఫలభరితముగా ఉండి ఎప్పుడూ ఫలిస్తూ ఇతరులకు ఫలములను అందిస్తుంది. కాని ముళ్లపొద వచ్చేవారిని పోయేవారిని తన ముండ్లతో గాయపరుస్తుంది. దానిలో ముండ్లు తప్ప ఫలమేమి లేదు. ఇది గమనించిన ద్రాక్ష తీగ ముళ్లపొదతో –నీకేమి పనిలేదా? దారిన పోయేవారిని గాయపరుస్తున్నావు అని అడిగింది. అప్పుడు ముళ్లపొద ద్రాక్ష తీగతో – ఇతరులను గాయపరచడమంటే నాకు చాలా ఇష్టమని చెప్పిందట.

కొందరు ముళ్ల పొదలాగ ఉండి ఇతరులను బాధిస్తుంటారు. ఇతరులను చూచి అసూయపడుతుంటారు. అట్టి అసూయపరులను దేవుడు అసహ్యించు కుంటాడు.

**"ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును."** – యాకోబు 3:16

మత్సరము, ఈర్ష్య, అసూయ, ద్వేషము, పగ ఎక్కడ ఉంటే అక్కడ వివాదములు, కలహములు ఉంటాయి.

శాంతికి నిలయముగా ఉండవలసిన సంఘములలోకూడ నేడు అసూయ ప్రవేశించి అల్లరికి వివాదములకు కలహములకు నిలయములుగా మారిపోతున్నాయి. ఆత్మీయ దాహముతో వచ్చిన విశ్వాసులకు సంఘములో వాక్యమనే జీవధారలనిచ్చి సేదదీర్చాలి. వారు ఆదరింపబడాలి. వారి గాయములు కట్టాలి. వారిని పరామర్శించాలి. నేటి సంఘములలో అలాంటి ఆదరణ కరవయిపోయింది. సంఘములలో ధనముకొరకు, పదవులకొరకు ప్రాకులాడుతున్నారు. నశించిపోతున్న ఆత్మల భారము కన్నా డబ్బుమీదే మనస్సు పెడుతున్నారు.

నీవు ఈ లోకములోకి ఏమీ తీసుకురాలేదు. లోకములోనుండి ఏమీ తీసికొని పోవు. తాత్కాలికమైన జీవితము. ఎవరికో గొప్పపేరు ఉందని, వారు ధనసంపన్నులయ్యారని అసూయపడకు. నీవు దేవుని క్రమములో వాక్యానుసారముగా నడుచుకుంటే నిన్నుకూడ తగిన సమయములో దేవుడు హెచ్చిస్తాడు. అసూయపడే స్వభావము నీలోనుండి తొలగించుకోవాలి. నీవు సంపాదించినదేదీ నీ వెంటరాదు.

**"ఒకడు ధనసంపన్నుడైనప్పుడు వాని యింటి ఘనత విస్తరించునప్పుడు భయపడకుము. వాడు చనిపోవునప్పుడు ఏమియు కొనిపోడు వాని ఘనత వానివెంట దిగదు."** – కీర్తనలు 49:16,17

కుటుంబములుకూడ దైవభయముతో వాక్యానుసారముగా కట్టుకోవాలి. పిల్లల మధ్య కూడ అసూయ ఉంటుంది. కాని తల్లి, ప్రేమతో అసూయ అనే వేరును మొదటిలోనే త్రుంచివేసి పిల్లల మధ్యలో ప్రేమ, ఐక్యత కలిగియుండాలని నేర్పించాలి. కొన్ని కుటుంబములలో తల్లి ఒకరి పక్షమున వుంటే తండ్రి ఇంకొకరి పక్షముంటాడు. దయచేసి తల్లిదండ్రులైన వారు ఇలాగుండకూడదు. భేదాభిప్రాయములను ప్రోత్సాహించవద్దు. పిల్లలందరు ఐక్యతతో కలిసియుండి ప్రేమ కలిగియుంటే ఆ కుటుంబము ఎంత నెమ్మదిగా ఉంటుంది. పిల్లలందరిని ఐక్యతతో నడిపించే శక్తిని పరిశుద్ధాత్మద్వారా పొందాలి.

**"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డముమీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె నుండును. సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు."** – కీర్తనలు 133:1-3

హామాను మొర్దెకై మీద అసూయపడ్డాడు. మొర్దెకై తనకు దండము పెట్టాలని హామాను ఆశించినప్పుడు మొర్దెకై – నేను యూదుడను గనుక ఆ పని చేయజాలనని అంటాడు. అందుకు హామాను ఉగ్రుడై ఎలాగైనా మొర్దెకైను చంపించాలనుకొని ఉరికొయ్య ఏర్పరచి ఎన్నో ఎత్తులు వేస్తాడు. చివరికి మొర్దెకైకొరకు ఏర్పరచిన ఉరికొయ్యపైనే హామాను ఉరితీయ బడతాడు. హామాను తాను త్రవ్విన గోతిలో తానే పడ్డాడు.

**"కాగా హామాను మొర్దెకైకి సిద్ధముచేసిన ఉరికొయ్యమీద వారు అతనినే ఉరితీసిరి."** – ఎస్తేరు 7:10

ఎవరో నిన్ను చంపుతారని భయపడకు. నీ ప్రాణము దేవుని జీవపు మూటలో కట్టబడియున్నది. ఆయన సెలవు లేకుండా నీ తల వెండ్రుకలలో ఒక్కటైనా నేలరాలదు. ఎంత మంది నీమీద అసూయపడినను, నీకు హాని చేయాలని ఎన్ని ఎత్తులు వేసినా భయపడనవసరము లేదు. దేవుడు నీ దినముల లెక్కను సంపూర్తి చేస్తాడు. అసూయ ఎవరిని ఉద్ధరించదు అని గ్రహించాలి. నీ హృదయములో అసూయ ఉంటే విడిచిపెట్టాలి. నిన్ను చూచి అసూయపడేవారిని క్షమించి, ప్రేమించి వారికొరకు ప్రార్థించాలి. పాపము కప్పుకోవడము కంటే దానిని ఒప్పుకొని విడిచిపెట్టేవారు దేవుని కనికరమును పొందుతారు. శరీరమును దాని ఇచ్ఛలతోకూడ సిలువ వేయాలి. పాపము విషయమై మృతునిగా దేవుని విషయమై సజీవులుగా జీవించాలి.

**ప్రార్థన:** ప్రభువా, పరిశుద్ధ గ్రంథములోనుండి అసూయవలన నష్టపోయినవారినిగూర్చి వాక్యముద్వారా నేర్చుకున్నాము. కాబట్టి మమ్మును నశింపజేసే అసూయ అనే పాపము మా హృదయములోనుండి తొలగించి పరిశుద్ధపరచుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమేన్!

## దయచేసి గమనించండి

UPF Ph. 040-27624030
27624031, 29704032

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను చెక్ ద్వారా, డి.డి. ద్వారా మరియు ఆన్‌లైన్ బ్యాంకు ద్వారా మాకు పంపగలరు.

**యు.పి.ఎఫ్. ఆఫీసులో స్వైపింగ్ మిషన్ అందుబాటులో ఉంది.**

మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**

**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ **ANDB0001339**

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేదీ, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని సహస్రనామములు

గత సంచిక తరువాయి...

## 266. యేసుక్రీస్తు

– మత్తయి 1:18

**"యేసుక్రీస్తు జననవిధ మెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను."** – మత్తయి 1:18,

**"ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."** – మత్తయి 1:21

**"కాబట్టి రాజు ప్రధానయాజకులను ప్రజలలోనుండు శాస్త్రులను అందరిని సమకూర్చి - క్రీస్తు ఎక్కడ పుట్టునని వారినడిగెను. అందుకు వారు - యూదయ బేత్లెహేములోనే."** – మత్తయి 2:4

యేసు అనే పదమునకు రక్షకుడని అర్థము. క్రీస్తు అనే పదమునకు అభిషిక్తుడని అర్థము. యేసుక్రీస్తు జగద్రక్షకుడు. ఆయన సర్వలోకమునకు రక్షకుడు. ఈ రక్షకుడు పాపమునుండి శాపమునుండి నిన్ను విడిపిస్తాడు. రోగములనుండి రక్షిస్తాడు. అపవిత్రతనుండి రక్షిస్తాడు. భయము నుండి ఆర్థిక ఇబ్బందులనుండి నిన్ను విడిపించి రక్షిస్తాడు.

ప్రఖ్యాత సినీనటి జయసుధ గారి సాక్ష్యము విన్నాను. జయసుధ ప్రయాణిస్తున్న బోటు తలక్రిందులై ఆమె నీళ్లలో పడిపోయిందట. ఆమెకు ఈత రానందున నీళ్లలో మునిగిపోసాగినప్పుడు ఆమెకు తెలియకుండగనే (జీసస్ సేవ్ మీ) యేసూ, నన్ను రక్షించుమని గట్టిగా అరిచిందట. ఆమెకు యేసుక్రీస్తు గురించి ఏమీ తెలియదు. కాని ఆ సమయంలో ఎందుకు యేసు నన్ను రక్షించుమని అరిచిందో తెలియదు గాని ఆమె కళ్లు తెరిచేసరికి ఒడ్డుపైన ఉందట. ఆ క్షణము జయసుధ ప్రభువు బిడ్డగా మారిపోయింది. ప్రభువు ప్రేమ ఆమెను రక్షించింది. ఇప్పుడు తన సాక్ష్యము ద్వారా యేసుక్రీస్తు లోకానికి రక్షకుడని చాటుతుంది.

యేసుక్రీస్తు అంటే రక్షకుడు, అభిషిక్తుడని అర్థము. తండ్రియైన దేవుడు యేసుక్రీస్తును ఎందునిమిత్తము అభిషేకించినాడో వాక్యము స్పష్టముగా వుంది. అదే ఆయన దర్శనమై యున్నది.

**"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది. దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దుఃఖించువారికి ఉల్లాసవస్త్రములు ధరింప జేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును వారి కిచ్చుటకును ఆయన నన్ను పంపియున్నాడు."** – యెషయా 61:1-3

**"ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును, నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు."** – లూకా 4:18,19

ప్రభువు దర్శనము నెరవేర్చే సంఘములు, పరిచర్యలే ఈనాడు శ్రమలు తట్టుకొని ప్రభువుకొరకు ప్రకాశిస్తున్నాయి. ఈ పరిచర్యలు జరిగించే ఏ సంఘముకూడ పడిపోదు. ఎందుకంటే యేసుక్రీస్తు వారికి తోడైయుంటాడు.

పౌలు భక్తుడు – నేను పాపులలో ప్రధానుడను. యేసుక్రీస్తు పాపులను రక్షించడానికే ఈ లోకానికి వచ్చాడు. పాపిని పరిశుద్ధుడిగా మార్చే శక్తి ఆయనలోనే వుంది. పాపులను వారి పాపములనుండి రక్షించి పరిశుద్ధ పరచడానికే రక్షకుడిగా ఈ లోకమునకు వచ్చాడు. ఈ మాట నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునై యున్నదని తన స్వానుభవముతో చెపుతున్నాడు. పాపులలో ప్రధానుడనైన నన్ను రక్షించి కనికరము చూపి నమ్మదగినవానిగా ఎంచి గొప్ప పరిచర్యను నాకనుగ్రహించాడని పౌలు భక్తుడు దేవుని మహిమపరుస్తున్నాడు.

**"పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. మరియు మన ప్రభువుయొక్క కృపయు, క్రీస్తుయేసునందున్న విశ్వాసమును ప్రేమయు, అత్యధికముగా విస్తరించెను. పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను. అయినను నిత్యజీవము నిమిత్తము తనను విశ్వసింపబోవువారికి నేను మాదిరిగా ఉండులాగున యేసుక్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధానపాపినైన నాయందు కనుపరచునట్లు నేను కనికరింపబడితిని."** – 1 తిమోతి. 1:12-16

కొందరు – ఒకప్పుడు నేను పాపిని, ప్రభువు తన కృపచేత నన్ను రక్షించినాడని చెప్పడానికి సిగ్గుపడతారు. పుట్టుకతో పరిశుద్ధులు ఎవరూ లేరు. పాపములోనే నీ తల్లి నిన్ను గర్భము ధరించింది. కాని యేసుక్రీస్తు లోకమునకు రక్షకుడిగా వచ్చాడు. పాపివైన నిన్ను తన పవిత్రమైన రక్తము సిలువలో చిందించి పరిశుద్ధునిగా మార్చాడు. కనుక ఒకప్పుడు పాపినైన నన్ను ప్రభువు రక్షించినాడని చెప్పడానికి సిగ్గుపడనవసరము లేదు.

11 సంవత్సరముల వయస్సున్న బాబు నిప్పుతో తన దేహమును కాల్చుకున్నాడని వార్తాపత్రికలో చదివాను. ఎందుకంటే అప్పట్లో టెలివిజన్‌లో ప్రసారమయ్యే 'శక్తిమాన్' అనే సీరియల్ చూసేవాడట. ఆ సీరియల్‌లో ఎవరికి ఏ ఆపద వచ్చినా శక్తిమాన్‌ని పిలువగానే శక్తిమాన్ వచ్చి రక్షించేవాడు. ఆ సీరియల్ చూచి పిల్లలు ఎంతగా ప్రభావితులయ్యారంటే స్నేహితులందరు కలుసుకొన్నపుడు అరేయ్, నీవు నిప్పంటించుకొని శక్తిమాన్ నన్ను రక్షించమని కేకవేస్తే శక్తిమాన్ రక్షిస్తాడని ఈ బాబును ప్రోత్సాహించారు. అమాయకుడైన బాబు నిజముగానే దేహమును కాల్చుకున్నాడు. రక్షించడానికి శక్తిమాన్ రాలేదు. అసలుంటే కదా రావడానికి. అది కేవలము కల్పితమైంది. కాని ఈ బాబు 85% దేహమంతా కాలిపోయి చావుబ్రతుకులలో ఉన్నాడని చదివాను.

కాని మనము నమ్మిన ప్రభువు – యేసూ, నన్ను రక్షించమనగానే నీ సహాయమునకై త్వరపడి వచ్చి నిన్ను రక్షిస్తాడు. మనము చాలా వరకు మనుష్యులను నమ్ముకుంటాము. ఎవరో వచ్చి రక్షిస్తారని, ఎవరో నిన్ను ఉద్ధరిస్తారని, నీ సమస్యలనుండి నిన్ను ఎవరో గట్టెక్కిస్తారని, నీకు ఎవరో సహాయం చేస్తారని అనుకుంటావు. కాని ఎవరూ నీకు సహాయము చేయరు. ప్రభువే నీ రక్షకుడు. ఆయనే నీ చిక్కులనుండి నిన్ను రక్షించగలడు. నీ ఆర్థిక ఇబ్బందులనుండి నిన్ను గట్టెక్కించగలడు. నీ రోగములనుండి విడిపిస్తాడు. ఎంత గొప్ప నామము యేసునామము. రోగము రాగానే వైద్యుల దగ్గరకు వెళతాము. రక్షకుని పాదాలు పట్టుకో. ఆయనే నిన్ను రక్షించి కాపాడుతాడు. నేనైతే నా ఊపిరి ఉన్నంతవరకు డాక్టర్స్ కత్తి నామీద పడకూడదని ప్రార్థించాను. నీవే నా పరమ వైద్యుడవు, రక్షకుడవు నన్ను స్వస్థపరచమని మోకాళ్లమీదుండి నా చేతులు ఆయన తట్టు ఎత్తుతాను. సకల రోగనివారిణి యేసురక్తము. ఆయన పేరు రక్షకుడు, అభిషిక్తుడు. అభిషేకము పొందాడు. తన

సేవకులకుకూడ అభిషేకమునిస్తున్నాడు. దేవుని సేవకులపై క్రీస్తు అభిషేకము ఉన్నందువలననే వారు ప్రార్థించగానే రోగాలు వదిలిపోతున్నాయి. గద్దించగానే సాతాను శక్తులు, చీకటి శక్తులు అణగిపోతున్నాయి. దేవునికి స్తోత్రము! హల్లెలూయ! కనుక ఈ గొప్ప రక్షకుని మనము కలిగియుండాలి. ఎవరైనా అన్యులు నీ దగ్గరకు వచ్చి యేసు ఎవరంటే ఆయన సర్వలోక రక్షకుడని, అభిషిక్తుడని చెప్పాలి. **యేసుక్రీస్తు** ఇది ఆయన నామము. ఈ నామము ఇంకెవరికీ లేదు. అధికారము గలిగిన యేసునామము. ఈ నామములో ప్రార్థించినప్పుడు గొప్ప విడుదల కలుగుతుంది. శోధన బాధలు కష్ట సమయములో నీకు ఓదార్పునిచ్చి నిన్ను నడిపిస్తుంది. ఆటంకములను పడద్రోయు నామము. సాతానును జయించిన నామము. యేసు నామములో ప్రార్థించినప్పుడు జయము నిశ్చయము.

**యేసుక్రీస్తు** అను నామముతో స్తుతించాలి. ప్రభువా, సర్వలోక మానవుల యొక్క పాపపరిహారార్థమై ఈ లోకానికి యేతెంచినావు. మా గృహములో ఇంకా అనేకులు రక్షింపబడలేదు. నీవు రక్షకుడవు. రక్షించుమని ప్రార్థించు. రక్షింపబడనివారు యేసుప్రభువును స్వంత రక్షకుడిగా అంగీకరించాలి. ఇదే రక్షణ దినము. మిక్కిలి అనుకూల సమయమని జ్ఞాపకము చేస్తున్నాను.

## 267. నజరేయుడగు యేసు – యోహాను 1:45

**"ఫిలిప్పు నతనయేలును కనుగొని - ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను."** – యోహాను 1:45

నజరేయుడగు యేసు అను నామములో అనేకులు ప్రార్థిస్తారు. నజరేయుడగు యేసు నామము ఎలా వచ్చిందంటే యేసుప్రభువు నజరేతుకు చెందినవాడు. నజరేతు చిన్న కుగ్రామము, పల్లెటూరు. యూదయ దేశములోని బేత్లెహేమనే పట్టణములోని చిన్న గ్రామము నజరేతు. నజరేతును గూర్చి చెప్పుకోదగిన గొప్ప విషయములు, పేరు ప్రఖ్యాతులు ఏమీలేవు. నజరేతు పాపముతో నిండుకొనిన కుగ్రామము. త్రాగుబోతులు వ్యభిచారులు లంచగొండులు, భయంకరులు నివసించే ప్రాంతము. పాపముతో నిండిన ఈ కుగ్రామములో రక్షకుడైన యేసుప్రభువు జన్మించాడు. ఎంత గొప్పదేవుడు రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు, సమీపింపరాని తేజస్సులో ఉండేవాడు అద్వితీయుడు, శ్రీమంతుడును అయినను కుగ్రామములో పుట్టాడు. దివ్యపదవిని విడచి తండ్రితో కూర్చునే ఆ భాగ్యమును విడచి దీనుడై ఒక గ్రామములో పుట్టాడు.

ఫిలిప్పు నతనయేలుతో ఇదిగో నేను మెస్సీయను కనుగొన్నాను. నీకు నజరేయుడైన యేసును చూపిస్తాను. ఆయనే మెస్సీయ. ధర్మశాస్త్రములో మోషే, ప్రవక్తలు ప్రవచించిన ప్రవచనములు నెరవేరాయి. నజరేతులో రక్షకుడుదయించాడు. ఆయన దగ్గరకు వెళ్లుదమని అంటాడు. అప్పుడు నతనయేలు – నజరేతులోనుండి మంచిది ఏదైనా రాగలుగుతుందా అని అడుగుతాడు. మెస్సీయా నజరేతు వాడంటున్నావు. నజరేతులో అందరూ పాపులు అక్రమస్తులే గదా. భయంకరులుండే ఆ ప్రాంతమునుండి పేరు ప్రఖ్యాతలు లేని ఆ పల్లెటూరునుండి మెస్సీయ ఏలాగున వస్తాడు? ఇది ఏలాగు సాధ్యమని తన అనుమానమును వ్యక్తపరుస్తున్నాడు. కాని ఎప్పుడయితే నతనయేలు ప్రభువు దగ్గరకు వచ్చి, ఆయనను చూచి ఆయన మాటలు విన్నాడో నజరేయుడైన యేసు మెస్సీయా అని దైవ కుమారుడని ఒప్పుకుంటున్నాడు.

**"ఫిలిప్పు నతనయేలును కనుగొని - ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి; ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను. అందుకు నతనయేలు - నజరేతులోనుండి మంచిదేదైన రాగలదా అని అతని నడుగగా - వచ్చి చూడుమని ఫిలిప్పు అతనితో అనెను. యేసు నతనయేలు తన యొద్దకు వచ్చుట చూచి - ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదని అతనిగూర్చి చెప్పెను. - నన్ను నీవు ఏలాగు ఎరుగుదువని నతనయేలు ఆయనను అడుగగా యేసు - ఫిలిప్పు నిన్ను పిలువక మునుపే, నీవు ఆ అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నిన్ను చూచితినని అతనితో చెప్పెను. నతనయేలు - బోధకుడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజవు అని ఆయనకు ఉత్తరమిచ్చెను. అందుకు యేసు - ఆ అంజూరపు చెట్టుక్రింద నిన్ను చూచితినని నేను చెప్పినందువలన నీవు నమ్ముచున్నావా? వీటికంటె గొప్ప కార్యములు చూతువని అతనితో చెప్పెను."** – యోహాను 1:45–50

**నజరేయుడైన యేసు** నామమును ధ్యానించినప్పుడు మీలో విశ్వాసము పెరగాలి. ఎవరైన కఠినాత్ములు, కడు దుర్మార్గులకొరకు ప్రార్థన చేసినపుడు నజరేయుడైన యేసు నామములో ప్రార్థించాలి. ఆనాడు పాపముతో నిండిన నజరేతులో యేసు పుట్టాడు. ఈనాడు, నీవు నజరేయుడైన యేసు నామములో ప్రార్థించినప్పుడు ఎంత ఘోర పాపియైన వారి హృదయములో యేసు జన్మిస్తాడు. ఆయన నశించినదానిని వెదకి రక్షించడానికే ఈ లోకములో అవతరించాడు. ఆయన పరిశుద్ధమైన స్థలములో పుట్టలేదు గాని పాపుల మధ్యలో దుర్మార్గుల మధ్యలోనే జన్మించాడు. ఆయన మహోన్నతుడయినను మన దీనదశలో పాలుపొందాడు. భక్తులు, అపొస్తలులు ప్రార్థించినప్పుడు నజరేయుడైన యేసు నామములో ప్రార్థిస్తారు.

పేతురు, యోహాను దేవాలయమునకు వెళ్లేటప్పుడు పుట్టుకుంటివాడు శృంగారమను దేవాలయమునొద్ద భిక్షమడుగుచుండెను. పేతురు, యోహానులను కూడ వాడు భిక్షమడుగగా వారు – వెండి బంగారములు మా యొద్ద లేవు గాని నజరేయుడైన యేసు నామములో లేచినడువమనగానే వాడు దిగ్గున లేచి నిలిచి నడిచాడు. గంతులు వేయుచు దేవుని స్తుతించాడు. నజరేయుడైన యేసు నామములో అంతశక్తి వుంది.

**"పేతురును యోహానును దేవాలయములో ప్రవేశింపబోవునప్పుడు వాడు చూచి భిక్షమడుగగా పేతురును యోహానును వానిని తేరి చూచి - మాతట్టు చూడుమనిరి. వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. అంతట పేతురు - వెండి బంగారములు నాయొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చు చున్నాను; నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను. వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితోకూడ దేవాలయములోనికి వెళ్లెను."** – అపొ.కార్య. 3:3–8

దయ్యములుకూడ ఈ నామమును ఎత్తిపట్టినట్లు వాక్యములో చూస్తున్నాము.

**"ఆ సమయమున వారి సమాజమందిరములో అపవిత్రాత్మపట్టిన మనుష్యుడొకడుండెను. వాడు - నజరేయుడవగు యేసూ, మాతో నీకేమి, మమ్ము నశింపజేయుటకు వచ్చితివా? నీవెవడవో నాకు తెలియును; నీవు దేవుని పరిశుద్ధుడవు అని కేకలు వేసెను. అందుకు యేసు -ఊరకుండుము వానిని విడిచిపొమ్మని దానిని గద్దింపగా ఆ అపవిత్రాత్మ వానిని విలవిల లాడించి పెద్ద కేకవేసి వాని విడిచిపోయెను."** – మార్కు 1:23–26

నజరేయుడైన యేసునామములో ప్రార్థించినప్పుడు అపవిత్రాత్మలు విడిచి పోతున్నాయి. అపవాదిక్రియలను లయపరచడానికి మనుష్యకుమారుడు వచ్చాడు. దయ్యములు నమ్మి వణకుతున్నాయి. కాని ప్రజలకే తెలివి లేదు. యేసుప్రభువు నామములో శక్తివుందని మహిమ కార్యములు జరుగుతాయని దయ్యములు గుర్తిస్తున్నాయి. పిలాతు – యేసుప్రభువును సిలువ వేయడానికి అప్పగించినప్పుడు సిలువ కొయ్య బిగించిన తరువాత దానిపైన విలాసము "యూదుల రాజైన నజరేయుడగు యేసు" అని వ్రాయించాడు.

**"మరియు పిలాతు - యూదులరాజైన నజరేయుడగు యేసు అను పై విలాసము వ్రాయించి సిలువమీద పెట్టించెను."** – యోహాను 19:19

నజరేతు అనే పదమునకు చిగురు అని అర్థము.

**"యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును. వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును"** - యెషయా 11:1

యెష్షయి దావీదునకు తండ్రి. దావీదు వంశములోనుండి, ఆ మొద్దులో నుండి యేసుప్రభువనే చిగురు పుట్టింది. మీరు ప్రార్థించినప్పుడు ఈ నామములో ప్రార్థించి దేవుని అనుభవించాలి. ఆయన పుట్టింది పాపుల మధ్యలో, వచ్చింది పాపులకొరకు కనుక ఎవరిని పాపియని వ్రేలుపెట్టి చూపి తిరస్కరించకు. వారిని ద్వేషించకుండ వారి రక్షణార్థము ప్రార్థించాలి.

## 268. మనుష్యకుమారుడు - యోహాను 1:51

**"మరియు ఆయన - మీరు ఆకాశము తెరవబడుటయు, దేవుని దూతలు మనుష్యకుమారునిపైగా ఎక్కుటయును దిగుటయును చూతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను"** - యోహాను 1:51

చాలా మందికి అర్థము కాదు. ఇదేంటి మనుష్యకుమారుడంటారు. దేవుని కుమారుడంటారు. ఎందుకంటే ఆయన నూటికి నూరుపాళ్లు మానవునిగా వచ్చాడు. గాని ఆయన నూటికి నూరుపాళ్లు దైవత్వము కలిగినవాడు. దేవుడు శరీరధారిగా ఈ లోకానికి వచ్చాడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, ఎవరూ నశించకూడదని, ప్రతి ఒక్కరు నిత్యజీవము పొందాలని తన అద్వితీయ కుమారుని మనకు అనుగ్రహించాడు.

**"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."** - యోహాను 3:16

**"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను."** - యోహాను 1:1,14

వాక్యము శరీరధారియై 33½ సంవత్సరములు మన మధ్యలో మనుష్య కుమారుడిగా నివసించాడు. కృపాసత్య సంపూర్ణునిగా ఆయన మన మధ్యలో నివసించాడు. ఈ నామము ధ్యానించినప్పుడు నాకు ఎంతో ఆదరణ కలిగింది. ఒకవేళ ఆయన మనుష్యకుమారునిగా ఈ లోకములోకి రాకుంటే మన బాధలు ఆయనకు ఏవిధముగా తెలిసేవి? చాలా మంది అనుకుంటారు దేవా, నీవు ఆకాశమందున్నావు. నేను భూమి మీద అనుభవించే బాధలు దేవునికేలాగున తెలుస్తాయని. అందుకే దివినుండి భువికి దిగివచ్చాడు. మన బాధలు, నొప్పి, ఆయాసము, బలహీనతలు, ఆందోళనలు ఆకలిదప్పులు, కన్నీళ్లు అన్నీ ఆయనకు బాగా తెలుసు. ఎందుకంటే ఆయనకూడ మనముపడే ప్రతి బాధను అనుభవించాడు. నాలుగు సువార్తలు తరచిచూస్తే యేసుప్రభువు మానవుడు అనుభవించే ప్రతి శోధనను అనుభవించాడు. మానవునిగా పుట్టాడు. మనము కలిగియున్నట్లే ఆకలిదప్పులు కలిగియున్నాడు. అందుకే మన బాధలను చూచినప్పుడు కనికరముతో నింపబడతాడు. ఆయన యెరూషలేమును చూచినప్పుడు కాపరి లేని గొఱ్ఱెలవలె ఉండటము చూచి కనికరపడ్డాడని, ఏడ్చాడని వాక్యములో ఉంది. చనిపోయిన లాజరు సమాధి దగ్గర యేసు కన్నీళ్లు విడిచాడు. ఆయన ఆకలిగొన్నాడని వాక్యములో ఉంది. ఆయన పునరుత్థానుడైన తరువాత ఆయనను చూచి శిష్యులు భూతమని భయపడి నప్పుడు వారి దగ్గరకు వచ్చి నేను భూతము కాదు అని కాల్చిన చేప ముక్కను తింటాడు. ఆయన అలసిపోయినట్లు వాక్యములో ఉంది. ఆయనకు దాహమయింది. కొన్నిసార్లు ప్రజల అవిశ్వాసము చూచి ఆశ్చర్యపడ్డాడు. మనవలె రక్తమాంసములు కలిగియున్నాడు.

**"నలువది దినములు నలువదిరాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా.."** - మత్తయి 4:2

**"యేసు ప్రయాణమువలన అలసియున్న రీతినే ఆ బావియొద్ద కూర్చుండెను."** - యోహాను 4:6

**"యేసు - నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను."** - యోహాను 4:7

**"యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు... యేసు కన్నీళ్లు విడిచెను."** - యోహాను 11:33,35

**"అప్పుడాయన - నా ప్రాణము మరణమగునంతగా దుఃఖములో మునిగియున్నది."** - మార్కు 14:34

ఆయన మనుష్యకుమారునిగా వచ్చాడు. మనుష్యుడు అనుభవించినట్టి బాధను అనుభవించాడు. దేవునికి స్తోత్రములు! ఆయన నూటికి నూరుపాళ్లు దైవకుమారుడిగా వుండి వుంటే ఆయనకు ఆకలి దప్పులు వుండేవికావు. ఆయన అలసిపోయి వుండేవాడు కాదు.

**"ఆయన సొమ్మసిల్లడు అలయడు."** - యెషయా 40:28

ఆయన మనిషి రూపములో వచ్చాడు గనుకనే సిలువ మరణమునకు ముందు గెత్సెమనే తోటలో దుఃఖాక్రాంతుడయ్యాడు. చింతాక్రాంతుడై మోకాళ్ల మీదుండి నా ప్రాణము మరణమగునంతగా దుఃఖములో ఉంది. ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగించుమని ఎంతో వేదనగా ప్రార్థించాడు.

ఆయన నూటికి నూరుపాళ్లు మానవుడిగా ఉన్నాడు కాని ఆయనలో ఏ పాపము లేదు. మనమందరము పాపములోనే పుట్టాము కాని ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా పాపము లేకుండ పరిశుద్ధుడిగా దైవాంశ సంభూతుడై పుట్టాడు. మన ప్రభువు మన శ్రమలు బాధలలో సహానుభవము కలిగినవాడు. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు ధైర్యముతో ఆయన కృపాసనమును సమీపించాలి.

**"మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము."** - హెబ్రీ. 4:15,16

**"ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను."** - ఫిలిప్పీ. 2:6-8

సర్వలోక పాపపరిహారార్థము ఆయన మానవుడిగా ఈ లోకమునకు వచ్చాడు. పాప ప్రాయశ్చిత్తమునకు తప్పకుండ బలి అర్పించాలి. రక్తము చిందింపబడాలి. అందుకే దేవుడు తన ప్రియకుమారుని ఈ లోకానికి మనుష్యకుమారుడిగా పంపించాడు. ఆయన తన్ను తాను సిలువ మరణమునకు అప్పగించుకొని తన రక్తమును చిందించి ప్రాణము ధారపోశాడు. ఆయన అంతగా తగ్గించుకున్నందుకే మానవాళికి ఈ గొప్ప రక్షణ భాగ్యము లభించింది. దేవునికి స్తోత్రము! ఇప్పుడు మనము ఏ బలి అర్పించనవసరము లేదు. యేసుప్రభువును హృదయమందు విశ్వసించి నోటితో ఒప్పుకుంటే రక్షింపబడతావు. పశ్చాత్తాప హృదయముతో ప్రార్థిస్తే ఆయన నీ పాపములను క్షమిస్తాడు. ఇంత గొప్ప రక్షణను నీవు నిర్లక్ష్యము చేస్తే ఏవిధముగా తప్పించుకుంటావు? యేసుప్రభువు మహిమను త్యాగమును సమర్పణను జ్ఞాపకము చేసికోవాలి. లోకములో ఎంతో మంది చీకటిలో అంధకారములో నశిస్తున్నారు. అట్టివారికి నీవందుకొనిన ఈ గొప్ప రక్షణను వెలుగును నీవందించాలి. నీవు వారి తట్టు తిరుగకూడదు. వారు నీ తట్టు తిరగాలి. 'మనుష్యకుమారుడు' అను నామముతో దేవుని స్తుతించు. నీవనుభవించే బాధలన్నిటిలో ఆయన సహానుభవము కలిగినవాడు గనుక ధైర్యముతో ప్రార్థించు. తప్పకుండ ఆయన నీకు విడుదలనిస్తాడు. ❀

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 110. ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచియున్నాను. - యిర్మీయా 1:9

**"అప్పుడు యెహోవా చేయి చాపి నా నోరుముట్టి యీలాగు సెలవిచ్చెను - ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచియున్నాను. పెల్లగించుటకును విరుగగొట్టుటకును, నశింపజేయుటకును పడద్రోయుటకును, కట్టుటకును నాటుటకును నేను ఈ దినమున జనములమీదను రాజ్యములమీదను నిన్ను నియమించియున్నాను."** - యిర్మీయా 1:9

దేవుడు యిర్మీయా ప్రవక్తకు ప్రత్యక్షమై సెలవిచ్చిన మాట ఇది. దేవుడు యిర్మీయాకు గొప్పపని అప్పగించినప్పుడు యిర్మీయా - నాకు శక్తి లేదు అయ్యో, నేను బాలుడను; నేను ఏవిధముగా ఈ పని చేయగలను; మాట్లాడుటకు కూడా నాకు శక్తి చాలదు; నేను ఏవిధముగా నీ జనులయొద్దకు వెళ్లి నీ మాటలు సెలవివ్వాలి? నా చేత కాదు అని అంటున్నాడు. అప్పుడు ప్రభువు నేను బాలుడననవద్దు. నేను నిన్ను పంపువారియొద్దకు నీవు పోవలెను. నీకు ఆజ్ఞాపించిన సంగతులన్నియు చెప్పవలెను. వారికి భయపడవద్దు. నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నాను అని చెప్పి **"ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచియున్నాను."** - యిర్మీయా 1:9 అని వాగ్దానమిచ్చాడు. ఈ వాగ్దానము పొందాలని అందరూ ఆశిస్తారు. దేవుని మాట నీ నోట ఉండాలంటే నీ నోరు ఎలా ఉండాలి? నోటితో చెడ్డమాటలు ఉచ్ఛరిస్తూ నా నోట దేవుని మాటలు ఉండాలంటే ఎలా సాధ్యము అవుతుంది. దేవుని మాటలు నీ నోట ఉండాలంటే నీవు అబద్ధాలు ఆడవద్దు; నీ నోరు పవిత్రముగా ఉండాలి. కొందరు అబద్ధాలు ఆడుతూ సేవచేద్దామనుకొంటారు. అదంతా వట్టిదే. దేవుడు వారినోట తన మాటలు ఉంచడు.

ఒకసారి ఒక ఫాదరీ గారు 'ఆమెలో ఏముంది? ఆమె ప్రసంగము చేస్తే ఇంతమంది జనము ఎలా వస్తున్నారు? అని నన్నుగూర్చి ఇతరులతో అన్నారట. నాలో ఏమీ లేదు. నాలో ఉన్నవి దేవుని మాటలు. దేవుడు నా నోట ఆయన మాటలు ఉంచాడు. ఆ మాటలకే జనులు వస్తారు. నీవు వాల్‌పోస్టర్ తయారు చేసి నీ ఫోటో ఎక్కడెక్కడో అతికించే పనిలేదు. ఆయన మాటలు నీలో ఉంటే జనాలు తప్పకుండా ఆ మాటలు వినడానికి వస్తారు. దేవుడు ఆయన మాటలు మనకు ఇస్తాడు. దేవా, నా నోరు బాగు చేయి, చెడ్డమాటలు కుమ్మరించకుండా అబద్ధము పలుకకుండా కృప చూపు అని ప్రార్థించాలి. అబద్ధములు పలికే వాళ్లు దేవుని సేవ చేయుటకు సరియైనవారు కాదు. అలా చేస్తే వారు రెట్టింపు శిక్షకు గురౌతారు. మొదట పాత్ర శుభ్రంగా ఉండాలి. కూర వండే పాత్రలో పాలు కాచితే పాలు విరిగిపోతాయి. కావున దేవుడు వాడుకునేవారు పరిశుద్ధంగా ఉండాలి. కావున నీవు ప్రార్థించి పొందాలి. ఏదో ఒకరికి ఇచ్చి మిగిలినవారికి ఇవ్వకుండా ఉండుటకు దేవుడు అన్యాయస్థుడు కాదు. ప్రభువా, నన్ను వాడుకో, శుద్ధిచేయి, నీవు వాడుకొనే పాత్రగా నన్ను పరిశుద్ధపరచు, అవినీతికార్యాలనుండి విడిపించు, అబద్ధము అసత్యము పలుకుతున్నాను; చెడ్డమాటలు కుమ్మరిస్తున్నాను నన్ను క్షమించు. నీవు నన్ను వాడుకోవాలని ఆశిస్తున్నాను. నన్ను పరిశుద్ధపరచి నా నోట నీ మాటలు ఉంచు అని ప్రార్థిస్తే దేవుడు తప్పకుండా నీ నోట ఆయన మాటలు ఉంచుతాడు. సేవలో పాలు పొందేవారు ఈ వాక్యాన్ని శ్రద్ధగా గమనించాలి. ఈ వాక్య ప్రకారము నడచుకోవాలి. ఏదో సభ, గృహకూడిక పెట్టి చెలామణి అవుతానని అనుకోకు. నిప్పుతో ఆడకు.

దేవుని వాక్యము బోధించుట అనేది దేవుడు మనకు ఇచ్చే గొప్పవరము. ప్రార్థిస్తే దేవుడు ఈ వరాన్ని నీకూ ఇస్తాడు. దప్పిగొనినవారలారా, మీరు నా యొద్దకు రండి. మీ దప్పిక తీరుస్తాను. మీ కడుపులోనుండి జీవజల నదులు ప్రవహిస్తాయి అంటున్నాడు. నీవు దప్పికతో దేవునియొద్దకు వెళ్లావు. జీవజలముల ఊటయైన దేవుడు నీ దప్పిక తీర్చి నీ కడుపులోనుండి జీవజల నదులు ప్రవహింపజేస్తాడు. **"ద్వీపములారా, నా మాట వినుడి, దూరముననున్న జనములారా, ఆలకించుడి, నేను గర్భమున పుట్టగానే యెహోవా నన్ను పిలిచెను. తల్లి నన్ను ఒడిలో పెట్టుకొనినది మొదలుకొని ఆయన నా నామము జ్ఞాపకము చేసికొనెను. నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు. తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబులపొదిలో మూసిపెట్టియున్నాడు."** - యెషయా 49:1,2. వాడియైన రెండంచులుగల ఖడ్గముగలవాడు ఆయన. నీవు దేవుని మాట విని నీ ఘటమును పరిశుద్ధముగా కాపాడుకొంటే నీ నోరు అలాగు పదునౌతుంది. అందుకే కొందరు - అమ్మా, ఈరోజు మీరు చెప్పిన వాక్యము నాకు గ్రుచ్చుకుంది అని అంటారు అవును, ఖచ్చితముగా గ్రుచ్చుకుంటుంది. ఎందుకంటే దేవుని వాక్యము రెండంచులుగల ఎటువంటి ఖడ్గముకంటెను పదునైనది (హెబ్రీ 4:12). నీవు ఏదైనా తప్పు చేశావంటే అది నీకు గ్రుచ్చుకుంటుంది. గ్రుచ్చుకోకుంటేనే వింత. దేవుడు తన బిడ్డల నోరు వాడియైన ఖడ్గంగా చేసియున్నాడు. తన చేతినీడలో కప్పియున్నాడు. మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబుల పొదిలో మూసిపెట్టియున్నాడు. కావున దేవుని సేవించేవారు, దేవుని మాటలు బోధించేవారు, దైవకార్యాలకు ముందుకు వచ్చేవారు తప్పకుండా ఈ వాగ్దానాన్ని పొందాలి. గృహ నిర్వాహకులు, కుటుంబములో తల్లిగాని, తండ్రిగాని - ప్రభువా, నీ మాటలు నాకు దయచేయి అని ప్రార్థించాలి. ఆయన మాటలు నీ నోటలేకుంటే చిన్న పిల్లవాడైనా నీ మాట వినడు. దేవుని మాటలు నీ నోట ఉంటే 100 సార్లు చెప్పినా వినినవాడైనా ఒక్క మాటకే వణికిపోతాడు. అప్పుడు పని ఎంతో సులభంగా అయిపోతుంది. భర్త నోటిలో దేవుని మాటలు ఉన్నాయంటే భార్యకూ దైవభయం కలుగుతుంది. జాగ్రత్త, దేవుని శిక్ష రాకుండా చూసుకో అంటే చాలు భయపడి వారి ప్రవర్తన సరిచేసికొంటారు. దేవుని మాట నీలో లేకుంటే కుటుంబమును నడిపించడం చాలా కష్టము. కొందరు ప్రార్థనకొరకు ఇక్కడికి వస్తారు. చొక్కా గుండీలన్నీ విరిగిపోయి, పండ్లన్నీ విరిగిపోయి, అంగీ చిరిగిపోయి ఉంటారు. ఏమైందయ్యా, ఇలా ఉన్నావు అంటే భార్య కొట్టింది అంటారు. అయ్యో ఇలా కూడా అవుతుందా? తన్నులు తినడమే తెలుసుగాని కొట్టడము మాకు తెలియదే అనుకుంటాము. నిజంగా ఇలాగు జరుగుతున్నాయి. నీ నోరు దేవుని మాటలతో నిండియుంటే ఒక్క మాటతో సమస్తములో క్రమము వచ్చేస్తుంది. కావున దేవా, నీ మాటలు నా నోట దయచేయి అని ప్రార్థించాలి. వ్యర్థమైన మాటలన్నీ తొలగించుకోవాలి. నేను ఈ విషయములో నా సంఘముతో చాలా కఠినంగా వ్యవహరిస్తాను. మందిరంలో, మందిర ఆవరణంలో ముచ్చట్లు, విస్తరించి మాట్లాడుటను ఖండిస్తాను. ఎందుకు మాట్లాడనీయనంటే ప్రార్థన, విజ్ఞాపనలు చేసేవారు, సేవ చేసేవారు పరిశుద్ధంగా ఉండాలి. వ్యర్థమైన మాటలు మాట్లాడకూడదు. అలా చేస్తే దేవుడిచ్చే ఆశీర్వాదాలు చేజార్చుకుంటారు. కావున నీ నోటిని భద్రపరచుకోవాలి, ఎక్కువగా మాట్లాడవద్దని నేర్పిస్తాను. అలా దేవుని మాటవిని నీ నోటిని భద్రపరచుకొంటే దేవుడు నీ నోటిని ముట్టి నీ నోట తన మాటలు ఉంచి నీద్వారా దైవకార్యాలు జరిగిస్తాడు.

## 111. వారు మనవి చేయుచుండగా నేను ఆలకించెదను. - యెషయా 65:24

**"వారికీలాగున జరుగును వారు వేడుకొనక మునుపు నేను ఉత్తరమిచ్చెదను వారు మనవి చేయుచుండగా నేను ఆలకించెదను."** - యెషయా 65:24

నీవు మనవి చేస్తూ ఉంటే దేవుడు వింటూ ఉంటాడు. నీవు ఎవరితోనైనా ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు ఎదుటి వ్యక్తి నీమాటలు వినకుండా ఉంటే నీకు బాధకలుగుతుంది. అలాకాక నీవు వారిని మాట్లాడనివ్వకుండా నీవే మాట్లాడుతుంటే ఆ వ్యక్తి నీవు చెప్పేదంత నిధానంగా వింటున్నాడనుకో నీకు ఎంత ఆశ్చర్యం కలుగుతుంది. అలా నీవు దినమంతా దేవునికి మనవి చేస్తునే ఉన్నావు. నీ హృదయములోనుండి ప్రార్థన దూపముగా వెళ్తూ ఉంది. పిల్లలు, ఇల్లు, అప్పుల బాధ, వ్యాపారం, అనారోగ్యం, సేవ మొదలైన విషయాల గూర్చి మనవి చేస్తూనే ఉంటావు; ఆయన ఆలకిస్తూ ఉంటాడు. ఇది 24 గంటల సర్వీసు. నీవు పడకమీద ఉండి, వంటింట్లో ఉండి, బట్టలు ఉతుకుతూ, ప్రయాణము చేస్తూ, ఇతరులతో మాట్లాడుతూకూడా దేవునికి మనవి చేస్తూ ఉంటావు. నీవు ప్రార్థిస్తూ, మనవి చేస్తూ ఉండగా దేవుడు నీ మనవులన్నీ వింటూ ఉంటాడు.

యు.పి.ఎఫ్. మందిరములో ప్రార్థన విన్నపముల రిజిస్టర్ అందుబాటులో ఉంటుంది. జనాలు వచ్చి ఎవరికి వారు వారి ప్రార్థన మనవులు అందులో వ్రాస్తూ ఉంటారు. దేవుడు సంఘములో కొందరిని ప్రేరేపించినప్పుడు వారు స్వయంగా ఏ నిర్బంధము లేకుండా అందులోని ప్రార్థన విన్నపములకొరకు ప్రార్థిస్తుంటారు. ఒక యౌవనస్థురాలు నేను 3 నెలలు గంటసేపు ఈ ప్రార్థన విన్నపములకొరకు ప్రార్థిస్తానని చెప్పింది. మరో గృహిణి వచ్చి – అమ్మా, నేను ఎప్పుడూ ఇంటి పనుల్లోనే నిమగ్నమై ఉండి దేవుని వెదకడము లేదు; దేవుడు నాతో మాట్లాడాడు; ప్రతి రోజు వచ్చి ఓ గంట సేపు ప్రార్థన విన్నపముల రిజిస్టర్‌లో ఉన్న అంశములకొరకు ప్రార్థిస్తాను అని అడిగింది. అలాగు ఆలయమునుండి మనవులు వెళ్తూ ఉంటాయి. దేవుడు మనవి ఆలకిస్తూ ఉన్నాడు. నీవు దేవుని మనవి చేసికొనుటకు నీకు ఒక స్థలము, పరిస్థితి కావాలా? నీవు ఎల్లవేళల మనవి చెయ్యొచ్చు.

ప్రార్థన చేయుటకు ఒక స్థలము, సమయము కేటాయించుకొని దేవునితో మాట్లాడుతావు గాని నీ హృదయమునుండి ఎల్లవేళల నీ మనవులు దేవునికి తెలియజేయవచ్చు. దానికి సమయము, సందర్భము లేదు. యోనా మత్స్యము కడుపులో ఉండి ప్రార్థించాడు. **"ఆ మత్స్యము కడుపులోనుండి యోనా యెహోవాను ఈలాగున ప్రార్థించెను – నేను ఉపద్రవములో ఉండి యెహోవాకు మనవిచేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను; పాతాళ గర్భములోనుండి నేను కేకలు వేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు"** – యోనా 2:1–2. యోనా నీనెవె పట్టణానికి వెళ్లుటకు దర్శనము పొందాడు. కాని సుఖము కోరి తర్షీషుకు వెళ్లాడు. ఇలాగే కొందరు దేవుడు ఒకచోటకు వెళ్లమంటే వారికి అనుకూలమైన చోటికి వెళ్లి ఎక్కడైనా మేము చేసేది దేవుని కార్యమే, దేవుని సేవయే గదా! అంటారు. యోనా ఆజ్ఞను అతిక్రమించి సముద్రములో పడద్రోయబడ్డాడు. అయినా దేవుడు అతని కాపాడాడు. దేవుడు తన ప్రజలను విడువడు. ఎడబాయడు. తన అవిధేయతవలన శిక్ష పొందాడు. నీవు నన్ను ఆగాధమైన సముద్రగర్భములో పడవేశావు అని అంటున్నాడు.

**"కూపములోనుండి నా ప్రాణము నాలో మూర్ఛిల్లగా నేను యెహోవాను జ్ఞాపకము చేసికొంటిని; నీ పరిశుద్ధాలయములోనికి నీయొద్దకు నా మనవి వచ్చెను. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నేను నీకు బలుల నర్పింతును, నేను మ్రొక్కుకొనిన మ్రొక్కుబళ్లను చెల్లింపక మానను. యెహోవాయొద్దనే రక్షణ దొరుకును అని ప్రార్థించెను. అంతలో యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కివేసెను"** – యోనా 2:7,9–10. దేవునికి మనవి చేసికొనినప్పుడు యోనాకు విడుదల, రక్షణ వచ్చింది. 3 రోజులు దేవునికి ప్రార్థించాడు మనవి చేసికొన్నాడు. దేవుడు అతని మనవి ఆలకించి సముద్రమత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కివేసింది. ఆలాగు నీవు నీ మనవులు దేవునికి తెలియజేయాలి.

ఒకసారి నాకు ఒక ఉత్తరము వచ్చింది. ఆ సహోదరి ఖమ్మం ప్రాంతములో ఉంటుంది. చాలా శ్రద్ధగా వ్రాసింది. అమ్మా, ఈ ప్రాంతానికి మీరు వ్రాసిన **"దేవుని వెయ్యి నామములు"** పుస్తకాలు వచ్చాయి. నాకూ ఒకటి లభించింది. నేను చాలా భద్రంగా కాపాడుకొంటున్నాను. మా బంధువులందరం మార్చి మార్చి చదువుకొంటున్నాము. నేను మా ఊర్లో పల్లీ చేను నాటాలనుకొన్నాను కాని అక్కడ ఏ పంటలు వేసినా పండటం లేదు. అది బీడుభూమి. అయితే నేను దేవుని ఒక నామము పట్టుకొని ఆ నామంతో దేవుని స్తుతిస్తూ ప్రార్థిస్తూ పల్లీలు చల్లాను. ఆ నామము **"భూమికి ఆజ్ఞ ఇచ్చువాడు."** ఈ నామము ధ్యానిస్తూ విత్తనాలు చల్లినప్పుడు 3వ రోజుకు నేను నా భూమిలో చల్లిన విత్తనాలన్నీ మొలకెత్తాయి. అదే సమయంలో వేరేవారి విత్తనాలు మొలకెత్తలేదు. **"వారు మనవి చేయుచుండగా నేను ఆలకించెదను"** అనేది దేవుని వాగ్దానము.

నీవు కష్టకాలము, నష్టము, రోగము, బాధ, ఇరుకులో మనవి చేస్తూ ఉంటావు. ఆయన ఆలకిస్తూ ఉంటాడు. **"రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను."** – యెషయా 59:1. కావున నీలో దోషములు ఉంటే ప్రార్థించి పాపము విడిచిపెట్టి ఆయన రక్తములో కడగబడాలి. అప్పుడు నీవు మనవి చేస్తే నీ మనవి ఆయన ఆలకించి నీకు జవాబిస్తాడు కావున ఎల్లవేళల నీవు నీ మనవులు దేవునికి తెలియజేస్తుండాలి. నీవు మనవి చేస్తుండగానే ఆయన ఆలకిస్తాడు. దేవునికి స్తోత్రం.

## యు.పి.ఎఫ్. కృతజ్ఞత కూడిక మరియు యు.పి.ఎఫ్. బైబిల్ కాలేజి గ్రాడ్యుయేషన్ కార్యక్రమము

రెవ.డా. జాయ్ చెరియన్ గారి జన్మదిన సందర్భంగా 23.01.2018, మంగళవారము ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 3 గం॥ల వరకు కృతజ్ఞతకూడిక, బైబిల్ కాలేజి గ్రాడ్యుయేషన్ సర్వీసు జామై ఉస్మానియా రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఉస్మానియా గార్డెన్‌లో ఎంతో జయకరంగా జరిగింది. అమ్మగారి కుటుంబసభ్యులు, దైవజనుల సమక్షంలో జన్మదిన కేక్ కటింగ్ జరిగింది. ప్రముఖ దైవజనులు శుభములు తెలియజేశారు. సంఘ సభ్యులుగా ఉండి దేవుని ఏర్పాటు మేర వివిధ ప్రాంతాల్లో సేవ చేస్తున్న బ్రదర్ భాస్కర్, వారి సతీమణి ప్రియ భాస్కర్ మరియు బ్రదర్ పాల్, వారి సతీమణి ఆన్సీలల కొరకు ప్రార్థించి వారిని సేవకొరకు ప్రతిష్ఠించారు.

తర్వాత యు.పి.ఎఫ్. బైబిల్ కాలేజి ప్రిన్సిపాల్ రెవ.డా. జాయ్ చెరియన్, డైరెక్టర్ బ్రదర్ చెరియన్, హిత డైరెక్టర్ రెవ. సుధాకర్, అకడమిక్ డీన్ రెవ. శాంతి సుధాకర్ మరియు ఫ్యాకల్టీ గ్రాడ్యుయేషన్ డ్రస్సుల్లో ముందు నడుస్తుండగా గ్రాడ్యుయేషన్ కొరకు సిద్ధపడిన విద్యార్థులు వారిని అనుసరిస్తూ వచ్చి వేదికను అలంకరించారు. రెవ.డా. జి. సామ్యేల్, రెవ. వల్సన్ వర్గీస్, రెవ. జాయ్ చెరియన్ గార్లు యు.పి.ఎఫ్. నుండి తర్ఫీదు పొందిన 61 మంది విద్యార్థులకు బి.టి.హెచ్., జి.టి.హెచ్., సి.టి.హెచ్. సర్టిఫికేట్స్‌ను అందించారు. రెవ.డా. జాయ్ చెరియన్ గారు బైబిల్ కాలేజి ఫ్యాకల్టీకి, ఐ.పి.సి. బైబిల్ కాలేజి స్టూడెంట్స్‌కు బైబిల్స్‌ను బహుకరించారు. బైబిల్ కాలేజి డిస్టింక్షన్‌లో పాసైనవారిని బహుమతులతో అభినందించడం జరిగింది. రెవ. సుధాకర్ గారు బైబిల్ కాలేజి విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. రెవ. వల్సన్ వర్గీస్ గారు **"సేవకు కావాల్సిన 6 అంశములు"** వర్తమానము అందించారు.

ప్రముఖ దైవజనులు రెవ. డా. జి.సామ్యేల్, రెవ. నతనయేలు (ఐ.పి.సి. తెలంగాణ సెక్రెటరి) పాస్టర్ అహరోను (ఐ.పి.సి), రెవ. అబ్రాహాము, రెవ. బెన్ని సి మోజస్, శ్రీ ఎన్. సంజయ్ (ఐ.పి.ఎస్., ఐ.జి.) ఇతర దైవజనులు పాలుపొందారు. ప్రేమవిందు ఏర్పాటు చేయబడింది.

కార్యక్రమం యావత్తు జయకరంగా జరిగించినందుకు సమస్త మహిమ ఘనత దేవునికే చెల్లును గాక!


"నా కృపను అతనికి బొత్తిగా ఎడము చేయను అబద్ధికుడనై నా విశ్వాస్యతను విడువను." - కీర్తనలు 89:33

# దేవుని వెయ్యి ఆదేశములు

## 130. పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడుతొడుగుకొని నిలువబడుడి.

- ఎఫెసీ 6:15

యుద్ధం చేయాలంటే మొదట నిలబడాలి. అంటే నీ పాదములకు చాలా శక్తి కావాలి. యుద్ధములో నిలబడి, పరుగెత్తుతూ సాతానును ఎదిరించుటకు ఎంతో బలం కలిగి యుద్ధము చేయాలి. మార్కెట్‌లో రెబాక్, నైక్, బాటా అనే ఎన్నో పేర్లతో బూట్లు అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ బూట్ల పేరు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సనే జోడు. ఇవి ధరించుకొని నీవు ఎల్లప్పుడు దేవుని సువార్త అందించుటకు సిద్ధంగా ఉండాలి. సమయమనక, అసమయమనక సువార్తను ప్రకటించాలి. **"వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనాకథలవైపునకు తిరుగుకాలము వచ్చును. అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తికుని పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము."** - 2 తిమోతి 4:2-5. ఒక సమయం వస్తుంది. అప్పుడు జనులు దేవుని వాక్యము వినుటకు వారి చెవులు అప్పగించరు. వారికి వినుబుద్ధి ఉండదు. వారు దురదచెవులు కలిగియుంటారు. వారికి అనుకూలమైన బోధలతట్టు తిరుగుతారు. ఎవరైనా కఠినంగా బోధిస్తే వారిని, ఆ సంఘమును వదిలిపోతారు. పాపము చేయకూడదనేది వారికి పత్యములాంటిది. అది వారికి ఇష్టముండదు. విశ్వాసి ఎల్లప్పుడు సువార్త ప్రకటించుటకు సిద్ధపాటు కలిగి ఉండాలని వీటిద్వారా మనము తెలిసికోవాలి.

## 131. విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు.

- ఎఫెసీ 6:16

శత్రువు వేసే అగ్ని బాణములను ఆర్పివేయుటకు నీ ఎడమచేతితో విశ్వాసమనే డాలు పట్టుకోవాలి. డాలు అంటే యుద్ధంలో శత్రువు వేసే బాణములన్నిటిని ఛేదించుటకు సైనికుని ఎడమచేతిలో ఉండే ఒక బలమైన గుండ్రటి లోహపు ఆయుధము. దేవుని వాక్యమును నమ్మకుండ చేయుటకు అనుమానం, సందేహం, భయం, ఆందోళన, అపనమ్మకం అనేవన్నీ సాతానుడు మీపైకి వేసే అగ్ని బాణాలు. వీటన్నిటిని ఆర్పుటకు నీవు విశ్వాసమనే డాలును పట్టుకోవాలి. సాతాను కుయుక్తిపరుడు. ఎప్పుడూ విశ్వాసిని భయపెడుతుంటాడు. నీ జీవితంలో భయం రాగానే అది సాతాను యొద్దనుండే వచ్చిందని తెలిసికోవాలి. వెంటనే నీ చేతిలో ఉన్న డాలుతో దాన్ని ఛేదించి ముందుకు వెళ్లాలి. 1992వ సంవత్సరంలో నేను సేవ ఆరంభించినప్పుడు సాతానుడు 'నీ కుటుంబం పతనమైపోతుంది' అనే అగ్నిబాణం నాపై వేశాడు. నేను - నా కుటుంబం పతనం కాదు, దేవుడు నాకు తోడైయున్నాడు, నా ఊపిరి ఉన్నంతవరకు దేవుని సేవిస్తాను, అనేక ఆత్మలను దేవుని రాజ్యమునకు నడిపిస్తానని విశ్వాసమనే డాలు పట్టుకొని సాతానుని ఎదిరించినప్పుడు వాడు నాయొద్దనుండి వెళ్లిపోయాడు. సేవ ఆరంభించి 26 సంవత్సరాలు అవుతుంది. ఇంతవరకు దేవుడు మా కుటుంబమంతటిని కాపాడి ఆశీర్వదించి నా పిల్లలనందరిని హెచ్చించాడు. పది మంది పురుషులు చేసే సేవకంటే గొప్ప సేవ చేయడానికి ప్రభువుయొక్క మహాశక్తితో నన్ను నింపినందుకు దేవునికి నేను కృతజ్ఞురాలిని. ఇది దేవునివలన కలిగిన కార్యము, మన కన్నులకు ఆశ్చర్యము. అలాంటి శక్తి నీకు కావాలంటే అడుగడుగున విశ్వాసమనే డాలు పట్టుకోవాలి. మీ విశ్వాసము సన్నగిల్లినప్పుడు పౌలు హెబ్రీయులకు వ్రాసిన 11వ అధ్యాయమును మూడుసార్లు చదవండి. అందులో విశ్వాసవీరుల జాబితా ఉంది. **"మనముకూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము."** - హెబ్రీ 12:2

## 132. రక్షణయను శిరస్త్రాణమును ధరించుకొనుడి.

- ఎఫెసీ 6:17

ఈ హెల్మెట్ పేరు రక్షణ. దీన్ని నీవు తలకు ధరించుకోవాలి. తల చాలా ముఖ్యమైనది. ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు మొదట తలకేమైనా బలమైన గాయాలయ్యాయా అని చూస్తారు. తలకు తీవ్రమైన గాయమైతే ఇక ఆ వ్యక్తి బ్రతకడు అని నిర్ణయానికి వస్తారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పక హెల్మెట్ పెట్టుకోవాలనే నియమము ఉంది. పోలీస్‌వారు దీన్ని ఖచ్చితంగా గమనిస్తుంటారు. ఒక యౌవనస్థుడు హెల్మెట్ పెట్టుకొనకుండ వెళ్తున్నాడని పోలీస్ అతనిపైకి కర్ర విసిరితే అది అతని కంటికి తగిలి కన్ను పోయిందనే సంఘటనను పేపర్‌లో చదివాను. ఆ పోలీస్‌కి యౌవనస్థుని అజాగ్రత్తపై కోపం వచ్చింది. అలాగు యేసుప్రభువు మనకు అనుగ్రహించిన సర్వాంగకవచములో భాగమైన రక్షణ అనే శిరస్త్రాణమును మనము ధరించుకోవాలి. నీవు యేసు ప్రభువును పూర్తిగా అంగీకరించాలి. ఆయన అనుగ్రహించిన రక్షణను ఎల్లప్పుడూ ధ్యానంలో ఉంచుకోవాలి. సాతానుడు నీ మదిలో అనుమానాలను విత్తినప్పుడు వెంటనే దాన్ని పారద్రోలి రక్షణను జ్ఞాపకం చేసికోవాలి. సాతానుడు నిన్ను పాపానికి ప్రేరేపించినప్పుడు నీ తలంపులలోని పాపపు ఇచ్ఛలను తొలగించడానికి నీకు దేవుడనుగ్రహించిన రక్షణనే శిరస్త్రాణాన్ని ధరించుకోవాలి. లేకుంటే చాలా ప్రమాదం. ఒక వ్యక్తిని హతమార్చాలంటే గుండెకైనా గురిపెడతారు లేదా తలకైనా గురిపెడతారు. సాతాను కుయుక్తిపరుడు. నీ తలలో అనేక కుయుక్తులను పెట్టి దేవునినుండి నిన్ను వేరుచేయడానికి ప్రయత్నిస్తుంటాడు. నీ హృదయంలో కలవరం, భయం, చెడుకార్యాలు, అనుమానం కలుగజేస్తాడు. ఇవన్నీ నీవు ఓడిపోవడానికి ఆస్కారమవుతాయి. కావున వీటన్నిటిని జయించుటకు రక్షణనే శిరస్త్రాణం ధరించుకోవాలి. **"మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమై యుండక, విశ్వాస ప్రేమలను కవచము, రక్షణనిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందము."** - 1 థెస్సలో. 5:8. నీవు ప్రార్థించేవాడివైతే నీకు ఏ అనుమానం ఉండదు. సాతానుడు నీవు ఇన్ని ప్రార్థనలు, ఉపవాసములు చేశావు. నీకు ఏమిఫలం వచ్చింది అని శోధించినప్పుడు నీవు - నా రక్షణకర్తయందు విశ్వసిస్తాను, ఇంకను ఆయనను స్తుతిస్తాను అని నిరీక్షణ కలిగియుండాలి. అప్పుడు సాతానుడు ఓడిపోతాడు. నీ తలకు ఎటువంటి గాయాలు తగులవు. దేవుని ఆధ్యాత్మిక సైనికునివలె నీవు పాపవిముక్తి, రక్షణగురించిన తలంపులతో నింపబడాలి. ప్రభువు నీకొరకు ఏమేమి చేశాడో, ఇంకా ఏమి చేయనైయున్నాడో, నీతో ఎంతటి ప్రగాఢమైన బంధం కలిగి ఉన్నాడో నీవు అర్థము చేసికోవాలి. అప్పుడు నీవు సురక్షితంగా ఉంటావు. ఆత్మలో ఆనందించగలుగుతావు. భయం, అవిశ్వాసం, చీకటిశక్తుల ప్రభావములనుండి నీకు విడుదల కలుగుతుంది. సాతానుని ఓడించగలుగుతావు.

"సిలువనుగూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి." – 1 కొరింథీ. 1:18

ప్రార్థించండి! పాల్గొనండి!!

# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ బస్ స్టాప్‌కు ఎదురుగా
ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు,
రాంనగర్, హైదరాబాద్-500 020.
ఫోన్ : **040-27624030 / 31**







**40** రోజులు

# సిలువ ధ్యానములు

**తేదీలు : 2018 ఫిబ్రవరి 19 నుండి మార్చి 30 వరకు**

**సమయము : ప్రతి రోజు ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్టు చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్ - 03.**

**విలువైన సిలువ వర్తమానములను అభిషిక్తుల ద్వారా వినండి! ఆత్మీయ ఆశీర్వాదములను పొందండి!!**
**మీ అవసరతల నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**

**యు.పి.ఎఫ్. రాంనగర్ చర్చి నుండి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి వరకు బస్సు సౌకర్యము కలదు.**

ప్రభు సేవలో
**- జాయ్ చెరియన్**
ఫౌండర్ ప్రెసిడెంట్ (UPF)

## అందరికీ ఆహ్వానము

"యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును." – కీర్తన. 5:3

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. సుధాకర్:** దేవుడు మమ్మును ఆశీర్వదించి నా భార్య గర్భము తెరచి నవమాసములు కాపాడాడు. 2 అక్టోబరు 2017న కోఠి ప్రసూతి ఆసుపత్రిలో డెలివరికొరకు అడ్మిట్ చేశాము. 4 అక్టోబరు 2017న స్కానింగ్ కోసం వెళ్లినప్పుడు సాయంత్రం అయినా ఆహారనియమాలు చెప్పలేదు. అక్కడ హెడ్‌ని అడిగితే లిస్ట్‌లో మీ పేరు లేదు అన్నారు. నేను డ్యూటీకి వెళ్లి వచ్చాను. నేను వచ్చేసరికి నా భార్య బెడ్‌పై లేదు. తర్వాత డాక్టరు వచ్చి సంతకం చేయాలని బలవంతము చేశారు. రెండవ డాక్టరు వచ్చి నీ భార్య చాలా సీరియస్‌గా ఉందని టెన్షన్ పెట్టారు. నా భార్య ఆపరేషన్ అని తెలియక అల్పాహారం తీసికుంది. అందువలన సీరియస్ అయ్యింది. మత్తు ఇస్తే రియాక్షన్ అవుతుందని చాలా టెన్షన్ పెట్టారు. ఆ పరిస్థితిలో నేను యు.పి.ఎఫ్.కి ఫోన్ చేశాను. వారు ఆదరించి ప్రార్థించారు. దేవుడు గొప్ప అద్భుతకార్యము చేసి మాకు నెమ్మది, శాంతి, సమాధానము ఇచ్చాడు. డాక్టరు బయటకు వచ్చి తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. పాప పుట్టిందని చెప్పారు. అపాయము కొట్టివేసి ఆరోగ్యకరమైన పాపను అనుగ్రహించిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘమునకు నా వందనములు.

**2. ప్రేమలత:** అమ్మగారు ఒకసారి లూథరన్ చర్చ్, సంతోష్ నగర్‌లో వాక్యపరిచర్య చేశారు. తరువాత నేను యు.పి.ఎఫ్. సంఘానికి అప్పుడప్పుడు వస్తున్నాను. నాకు ఒక పెద్ద సమస్య వచ్చింది. అది ఏమిటంటే నాకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు డాక్టర్; చిన్న కుమారుడు బ్యాంక్ మేనేజర్. పెద్ద కుమారుని విషయంలో నేను అనేక శోధనలు ఎదుర్కొన్నాను. అతను మొదట్లో మంచి ప్రార్థనాపరునిగా ఉండేవాడు. అతని దగ్గరికి పేషంట్‌గా వచ్చిన ఒక అమ్మాయి బ్యూటీషియన్. బ్యూటీ పార్లర్‌లో పని చేసేది. మా అబ్బాయిని ట్రాప్ చేసి పెండ్లి చేసికోమని బెదిరించడం మొదలుపెట్టింది. మా అబ్బాయికూడా పెండ్లి చేసికొనుటకు సుముఖముగా వ్యవహరించాడు. నేను ఎంతో బాధతో ఏడుస్తూ ప్రార్థించాను. అమ్మగారి దగ్గరికి వచ్చి నా బాధ అంతా చెప్పుకొని ప్రార్థించమన్నాను. అమ్మగారు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ప్రార్థించారు. అమ్మగారు ప్రార్థించిన తరువాత ఆ అమ్మాయి వెళ్లిపోతుందనే ధైర్యము కలిగింది. దేవుని దయవలన అమ్మగారి ప్రార్థనలవలన ఆ అమ్మాయి మా అబ్బాయి జీవితములోనుండి వెడలిపోయినది. మా అబ్బాయికి వేరే అమ్మాయితో వివాహము జరిగింది. ఇది దేవుడు చేసిన గొప్పకార్యము. ఈ గొప్పకార్యము చేసిన దేవునికి కృతజ్ఞతలు. ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**3. పాస్టర్ సత్యం, ఇబ్రాహీంపట్నం:** 1995వ సంవత్సరమునుండి నేను యు.పి.ఎఫ్. సంఘానికి పరిచయస్థుడిని. 15 సంవత్సరాలు ఒక సంఘములో పాస్టర్‌గా పని చేశాను. తర్వాత ట్రాన్స్‌ఫర్ అయ్యాను. నాకు ఇద్దరు పాపలు; ఒక బాబు. నేను 2009లో బైబిలు కాలేజిలో (బి.టి.హెచ్.) చేరాను. యు.పి.ఎఫ్. నుండి అమ్మగారు ఆర్థిక సహాయము అందించారు. నేను అమ్మగారికి, సంఘానికి ఎంతో ఋణస్థుడను. మాకు ఏ సమస్యవచ్చినా అమ్మగారితో ప్రార్థన చేయించుకొంటాము. 25 సంIIలుగా ప్రభువు సేవలో ఉన్న నేను ఇప్పుడు నిరాధారుడిని అయ్యాను. ఇల్లు, మందిరములేని పరిస్థితి. అప్పుడు నేను యు.పి.ఎఫ్. 25 సంవత్సరాల కృతజ్ఞతకూడికలో పాల్గొన్నప్పుడు నాకు **"నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను."** - కీర్తనలు 32:8 అనే వాగ్దానము వచ్చింది. ఆ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించాను. దేవుడు ఒక అద్భుతము కనుపరచాడు. పిల్లర్స్ వేసి బేస్‌మెంట్ వేసిన 13 లక్షల విలువ చేసే ప్లాట్ ఒక వ్యక్తి నాకు 3 లక్షలకే ఇస్తానన్నాడు. మొదట లక్ష రూపాయలు కట్టు తర్వాత నీకు వీలైనప్పుడు మిగిలిన 2 లక్షలు కట్టు అని చెప్పాడు. నేను ఇంకా ఏమి కట్టకుండానే షెడ్డు వేసి ప్రార్థన జరిపించుకోమన్నాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి, సంఘానికి వందనములు.

**4. వై. ఇస్సాకు, శ్రీకాకుళం:** నేను గత 10 సంవత్సరాలుగా సేవలో ఉన్నాను. రాజమండ్రిలో లారీడ్రైవర్‌గా పని చేస్తూ శ్రీకాకుళములో సేవ చేస్తున్నాను. మేము ఆరాధనలు చేసికొనే పాకను శత్రువులు కాల్చివేశారు. అయితే అక్కడ ఒక వ్యక్తి స్థలము ఇస్తాను మీరు చర్చి కట్టుకోండి అన్నాడు. కాని 4 సంవత్సరాలు అయినా దాని పేపర్లు ఇవ్వడము లేదు. నేను ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నము అమ్మగారి జీవపుమాటలు టి.వి. కార్యక్రమము వీక్షిస్తాను. ఒకరోజు టి.వి.లో అమ్మగారి ఇంటర్వ్యూ (సాక్ష్యము) చూచి చాలా బలపడి ప్రార్థించాను. దేవుడు గొప్పకార్యము చేశాడు. మందిరముకొరకు 4 సెంట్ల స్థలము ఇస్తానన్న వ్యక్తి 9 సెంట్ల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**5. సుధారాణి, హైదరాబాద్:** 2017 నవంబరులో ఒక శుక్రవారము మా అమ్మకు అకస్మాత్తుగా జ్వరము, కాళ్లు చేతుల నొప్పులు వచ్చి చేతులు ముడుచుకు పోయాయి. డాక్టరుకి చూపిస్తే కిడ్నీ ప్రాబ్లమ్ అన్నారు. అంతకుముందే 2 సార్లు మా అమ్మకు ఆపరేషన్ అయ్యింది. ప్రస్తుతం ఒక కిడ్నీ మాత్రమే పని చేస్తుంది. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి ఏర్పడితే నేను మోకరించి ప్రార్థించి **"అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."** - యెషయా 53:5 అనే వాగ్దానమును 100 సార్లు ధ్యానించాను. మా అమ్మకు కిడ్నీ పరీక్షల్లో నార్మల్ రిపోర్ట్ వచ్చిందని చెప్పారు. జ్వరముకూడా తగ్గింది. దేవునికి స్తోత్రము.

నేను పి.హెచ్.డి. అడ్మిషన్‌కొరకు ఐ.ఐ.టి. బాంబే, ఖరగ్‌పూర్‌లో అప్లికేషన్ పెట్టుకొన్నాను. అయితే రెండు ఇంటర్వ్యూలు ఒక్క రోజు తేడాతో ఉన్నవి. 29.11.17న హైదరాబాద్‌లో 30.11.17న ఖరగ్‌పూర్‌లో ఇంటర్వ్యూ ఉంది. స్నేహితులను అడిగితే అది కష్టం. ఏదైనా ఒకదానికి మాత్రమే హాజరు అవ్వు అన్నారు. మనుష్యుల సహాయం వ్యర్థం. దేవుని సహాయం అడగాలని మోకరించి ప్రార్థించినప్పుడు నెమ్మది, శాంతి, సమాధానం అనుగ్రహించాడు. రెండు ఇంటర్వ్యూలకు హాజరయ్యేలా 20.11.2017న బెంగుళూరులో 4.12.2017న ఖరగ్‌పూర్‌లో అనుగ్రహించాడు. అమ్మగారికి సంఘమునకు నా వందనములు.

**6. శ్రావణి, కూకట్‌పల్లి:** నాకు 2 సార్లు అబార్షన్ అయ్యింది. ఫిబ్రవరి 2017లో అమ్మగారి దగ్గరికి వచ్చి ప్రార్థన చేయించుకొన్నప్పుడు అమ్మగారు ప్రార్థించి ధైర్యము చెప్పి దేవుడు తప్పక నీకు మంచి గర్భఫలము అనుగ్రహిస్తాడని చెప్పారు. నూనె రాచి కడుపుమీద చెయ్యిపెట్టి ప్రార్థించారు. నేను గర్భము దాల్చాను. 4వ నెల గర్భముతో వచ్చినప్పుడు నీకు దేవుడు సుఖప్రసవం ఇస్తాడు, సహాయము చేస్తాడని చెప్పి ప్రార్థించారు. దేవుడు నవమాసములు నన్నూ, గర్భమును కాపాడి 10.11.17న సుఖప్రసవం ద్వారా ఆరోగ్యకరమైన అందమైన పాపను అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు. 19.11.2017న అమ్మగారు మా పాపకు **'సెరా సాత్విక'** అని నామకరణము చేశారు.

**7. రాధ:** 2016లో నా వివాహము జరిగింది. ప్రతి విషయములో దేవుడు మాతో ఉన్నాడు. దేవుడు నాకు మంచి భర్తను ఇచ్చాడు. నా భర్తగారు ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి. చేస్తున్నాడు. నేను అమ్మగారి దగ్గరకు ప్రార్థనకు వచ్చినప్పుడు అమ్మగారు నా పొట్టపై చెయ్యిపెట్టి సంతానం కొరకు ప్రార్థించారు. నేను గర్భము దాల్చాను. గర్భముతో ఉన్న సమయంలోను దేవుడు నాతో ఉన్నాడు. నా చెయ్యి విడువలేదు. శక్తిమంతుడైన దేవుడు నాకు తోడైయుండి సుఖప్రసవంద్వారా చక్కని ఆరోగ్యకరమైన అందమైన పాపను అనుగ్రహించాడు. 12.11.17న అమ్మగారు మా పాపకు **రియాజాయిస్** అనే పేరు పెట్టారు. దేవుడు మా జీవితాల్లో ఎన్నో మేలులు చేశాడు. అడుగు వాటికంటె ఊహించువాటికంటే అధికమైన మేలులు చేశాడు. నా చదువుల్లో తోడైయున్నాడు. నాకు ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి.లో అడ్మిషన్ అనుగ్రహించాడు. ఫెలోషిప్ అంత త్వరగా శాంక్షన్‌కాదుగాని 1,2 నెలల్లోనే నాకు ఫెలోషిప్ అనుగ్రహించాడు. ఇంకా మా జీవితాల్లో ఎన్నో మేలులు జరిగించిన దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి మా వందనములు.

**8. మేరి, బోరబండ:** నేను క్యాన్సర్ పేషంట్ని. 2015వ సంవత్సరములో ఒమేగా హాస్పిటల్‌లో నాకు సర్జరీ అయ్యింది. ప్రతి నెల ఫాలో అప్‌కు రావాలి అన్నారు. నేను ఆపరేషన్ తర్వాత ఫాలోఅప్‌కు వెళ్లలేదు; మందులు వాడలేదు. నాకు అప్పుడప్పుడు శరీరంలో బలహీనత కలిగినప్పుడు నేను బాగయ్యానా, నా వ్యాధి పూర్తిగా తగ్గిందా? అనే అనుమానము వచ్చేది. సెప్టెంబరు 1,2017న తీవ్రమైన రక్త విరోచనాలు, వాంతులు అయినప్పుడు నన్ను నేను దేవునికి సమర్పించుకొన్నాను. చావైనా, బ్రతుకైనా దేవునికే అనుకున్నాను. డాక్టర్స్ గాలిలో దీపం పెట్టి దేవుడా! అంటే ఎలా? ఫాలోఅప్‌కు ఎందుకు రాలేదు అంటే – నాకు దేవునిపై నమ్మకం ఉందని చెప్పాను. నీవు చావుకు దగ్గరయ్యావు; చాలా సీరియస్‌గా ఉంది; బ్రతికే అవకాశము లేదు అన్నారు. మా కుమారుడు **దేవుని వెయ్యి నామములు** చదువుతూ నా తలపై చెయ్యిపెట్టి ప్రార్థించాడు. 6 రోజులు హాస్పిటల్‌లో తీవ్రమైన స్థితిలో ఉన్నాను. చివరికి సి.టి. స్కాన్ తీశారు. ఆ సమయంలో నాకొక దర్శనం కలిగింది. నేను యు.పి.ఎఫ్. మందిరములో ఉన్నాను. ప్రార్థనవీరులు అందరు నా గూర్చి ప్రార్థిస్తున్నారు. అమ్మగారు తన కుర్చీలో కూర్చొని ఉన్నారు. 2015వ సంవత్సరములో టి.వి.ద్వారా అమ్మగారు చెప్పిన దేవుని మాటలు **“నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను. యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు.”** – కీర్తనలు 118:17,18 మరల జ్ఞాపకము వచ్చినవి. అంతలో సి.టి. స్కాన్ అయిపోయింది. సి.టి. స్కానింగ్ రిపోర్టులో “100% నార్మల్, నో క్యాన్సర్” అని వచ్చింది. డాక్టర్స్ కూడా నిజంగా దేవుడు గొప్పవాడని అన్నారు. నన్ను స్వస్థపరచి సజీవులలెక్కలో ఉంచి ఆయనను స్తుతించుటకు నాకు అనుగ్రహించిన కృపకొరకు దేవునికి స్తోత్రములు. నా గురించి ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి వందనములు.

మరియు నేను మా అక్క మనవరాలిని పెంచుకొన్నాను. ఆమెకు తలిదండ్రులు లేరు. నవంబర్ 2017లో ఆమె విషయం ఓ కృతజ్ఞత కూడిక ఏర్పాటు చేస్తే 10 సంవత్సరాల తర్వాత వాళ్ల నాన్నమ్మ, తాతయ్య వచ్చి ఆ అమ్మాయిని చూసి వెళ్లారు. దేవుని కృప, అమ్మగారి ప్రార్థనబట్టి దేవునికి స్తోత్రాలు చెల్లిస్తున్నాను.

**9. సి. భారతి విద్యాసాగర్, హైదరాబాద్ :** 5.11.17న యు.పి.ఎఫ్. సాయంకాల ఆరాధనలో పాల్గొని ప్రార్థించుకొని వెళ్లాము. పుణెలో ఉన్న మా కుమారుడు యాక్సిడెంట్‌కు గురయ్యాడని మా బంధువులు ఫోన్ చేసి తెలియజేశారు. అక్కడ మా చిన్న ఆడపడచు వాళ్లు ఉంటారు. మా కుమారుడు ఆక్టివా బండిపై వెళ్తు రాత్రి 7.30 నిమిషాలకు చీకటివలన కనబడక ఒక గుంతలో బండి పడి బౌన్స్ అయ్యింది. మా కుమారునికి తలకుడివైపు దెబ్బ తగిలింది. ఎడమ భుజము పగులు ఏర్పడింది. మా బంధువులు తలకి గాయం షోల్డర్ జాయింట్ ఫ్రాక్చర్ అయ్యిందని చెప్పగానే నేను వెంటనే అమ్మగారికి ఫోన్ చేసినప్పుడు అమ్మగారు ప్రార్థించారు. దేవుని కృపవలన సి.టి. స్కాన్ రిపోర్ట్ నార్మల్‌గా వచ్చింది. తలకి గాయం అయ్యిందంటే నేను చాలా భయపడ్డాను. మాకు ఒక్కడే కుమారుడు. తలకి గాయమైతే చనిపోతారు; కోమాలోకి వెళ్తారు. మాపై కృప చూపి కుమారుని సజీవుల లెక్కలో ఉంచిన దేవునికి స్తోత్రములు. మొదటివారము తలకు ఆపరేషన్ ఏమీ అవసరము లేదు అన్నారు. 2వ వారము ఇప్పుడు ఏమీ చెప్పలేము ఇంకా 3,4 వారాలు పడుతుందని చెప్పారు. **“తలను కాయువాడు”** అనే దేవుని నామము ధ్యానించి నా కుమారునికి ఏమీ కావద్దని ప్రార్థించాను. అప్పుడు రక్తస్రావం కావడము వంటివి ఏమీ కాలేదు. నా కుమారుడు ఇంటికి వచ్చాక – మమ్మీ, నేను బ్రతుకుతాను, నిన్ను చూస్తాను అని అనుకోలేదు. నీ ప్రార్థనే నన్ను కాపాడిందని ఏడ్చాడు. మా కుటుంబములో ఏ కీడు జరుగకుండా దేవుడు తప్పించాడు. అమ్మగారు ఎంతగానో మా కుమారునికొరకు ప్రార్థించారు. అమ్మగారి కుటుంబము వచ్చి మమ్మును పరామర్శించి ధైర్యపరచారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**10. మెటిల్డ, బొల్లారం:** మా చిన్నమ్మాయి ఉద్యోగముకొరకు యు.పి.ఎఫ్. సంఘములో ప్రార్థన విన్నపము ఇచ్చినప్పుడు ఆమెకు మంచి ఉద్యోగము వచ్చింది. అయితే మా పెద్ద అమ్మాయి ఎన్నో ఇంటర్వ్యూలకు హాజరైనా ఉద్యోగము రాలేదని క్రుంగి ఉంది. ఆమెకొరకు కూడా సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపం వ్రాశాము. ఒక కంపెనీకి 7 రౌండ్లు ఇంటర్వ్యూ చేసినా ఉద్యోగము రాలేదు. అయితే నవంబర్ 2017లో టెక్ మహింద్రా వాళ్లు ఫోన్ చేసి ఉద్యోగము వచ్చిందని చెప్పారు. అదెలాగంటే – టెక్ మహింద్రా వాళ్లు మా చిన్న అమ్మాయికి ఫోన్ చేసి మీరు వస్తారా? అంటే నాకు ఉద్యోగం ఉంది మా సిస్టర్‌ని రిఫర్ చేస్తానని చెప్పింది. మా పెద్ద అమ్మాయి ఇంటర్మీడియెట్ చేసింది. కాని ఎస్తేరు రాజుయొక్క కృప పొందినట్లు మా అమ్మాయికి దేవుని కృప లభించింది. ఎం.బి.ఎ., పెద్ద పెద్ద డిగ్రీలు ఉన్నవారికి ఉద్యోగము రాలేదు. మా అమ్మాయికి ఉద్యోగము వచ్చింది. దేవునికి స్తోత్రములు. నాకు శరీరములో ఎంత బలహీనత ఉన్నా మోకరించి ప్రార్థించగానే బలము వస్తుంది. అన్నింటినుండి విడుదల పొందుతాను. ఇంట్లోకూడా గొప్ప శాంతి, సమాధానము లభించింది. నేను ప్రతి సంపూర్ణ రాత్రి ప్రార్థనలో పాల్గొని బలపడుతున్నాను. దేవునికి స్తోత్రములు అమ్మ గారికి వందనములు.

**11. వినయ్‌కుమార్:** దేవుడు నా చదువులో (బి.టెక్.) అద్భుతముగా సహాయము చేశాడు. అమ్మగారు నిత్యము మాకొరకు ఎంతో భారంగా ప్రార్థిస్తారు. సంఘము వారి ప్రార్థనల్లో తప్పక మమ్మును జ్ఞాపకము చేసికొంటారు. చిన్నవయస్సులో నేను దేవుని పట్టుకొన్నాను. నేను యు.పి.ఎఫ్. సంఘములో వాలంటీర్‌గా ఉండి దేవుని పని చేశాను. దేవుడు నాపై దృష్టి ఉంచి నా పని ఆయన జరిగించాడు. సోలార్ కంపెనీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగము అనుగ్రహించాడు. శ్రేష్ఠమైన ఉద్యోగముతో నన్ను ఆశీర్వదించిన దేవునికి నా స్తోత్రములు. నా కొరకు భారంగా ప్రార్థించిన అమ్మగారికి నా వందనములు.

**12. రాజబాబు:** నా భార్యకు కళ్లు మసకగా ఉన్నాయని 3 సంవత్సరాలుగా కళ్లజోడు వాడుతుంది. 2016వ సంవత్సరమునుండి రెండు కండ్లు సరిగ్గా కనబడడము లేదు. అక్టోబరు 2017లో యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపము ఇచ్చాను. ఆమెకు షుగర్ ఉంది. షుగర్ తగ్గాక ఆపరేషన్ చేస్తామన్నారు. ఆపరేషన్ విజయవంతము అయితే సాక్ష్యము చెబుతా అని తీర్మానించుకొన్నాను. దేవుని కృపనుబట్టి నవంబర్ 2017లో షుగర్ తగ్గింది. **“దేవుని వెయ్యి నామములు”** చదివి ప్రార్థించుకొన్నాక సర్జరీకి పంపాను. సర్జరీ చేశారు కాని పల్స్ తగ్గిపోయినట్టు ఉంది. కంటి చూపు వస్తుందో లేదో తెలియదు అన్నారు. దేవుని ఘనమైన నామము ఎత్తిపట్టి ప్రార్థించాను. కన్నుకు ఒక ఇంజక్షన్ చేశారు. ఏ కష్టము, బాధ లేకుండా దేవుని నామములు ధ్యానించడము, సంపూర్ణరాత్రి ప్రార్థనలో పాల్గొని ప్రార్థించడంద్వారా స్వస్థత కలిగింది. డాక్టర్స్ చూపురాదేమో అన్నారు గాని కట్టు విప్పాక దేవుడు మంచి కంటి చూపును ఇచ్చాడు. మా పెద్దమ్మాయి డిగ్రీ చివరి సంవత్సరము, చిన్నమ్మాయి ఇంటర్ రెండవ సంవత్సరము చదువుతున్నారు. అమ్మగారి ప్రార్థనద్వారా దేవుడు వారికి మంచి విజయము ఇచ్చాడు. నేను నా ఉద్యోగములో బిజీగా ఉండి నా భార్యకు ఇంతకాలము వైద్యము చేయించు కోలేకపోయాను. అయితే నేను 5 సంవత్సరాలుగా పనిచేస్తున్నా నాకు గ్రాడ్యుయేషన్ లేదని నన్ను ఉద్యోగమునుండి తీసేశారు. అందునుబట్టియే నా భార్యకు ఆపరేషన్ చేయించగలిగాను. దేవుడు తన్ను ప్రేమించువారికి సమస్తము మేలుకొరకు సమకూర్చి జరిగిస్తాడు. దేవుడు చేసిన ఈ మేలులకు దేవునికి స్తోత్రములు. మా కొరకు ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**13. శ్యామల, దమ్మాయిగూడ:** 27.09.17న సంపూర్ణరాత్రి ప్రార్థనలో అందరు దేవుని ఆరాధిస్తున్న సమయంలో నాకు బాగా ఏడుపు వస్తుంది. చాలా ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఇంట్లో అందరు ఉద్యోగము చేస్తారు కాని సమస్యలు ఉన్నాయి. దేవా, మమ్మును ఎప్పుడు పైకి తెస్తావని ప్రార్థించాను. అక్టోబరు మాసము రానే వచ్చింది. అయితే అక్టోబర్ 17 జీతము రాకముందే

ఎన్నో డబ్బులు నా బ్యాంక్ అకౌంట్‌లో పడుతున్నాయి. అక్టోబర్‌లోనే బోనస్ వచ్చింది. ఆఫీస్‌లో హిందీ పదాలు వ్రాస్తుంటే ఆ డబ్బులు అకౌంట్‌లో పడినవి. మరల 30,000/-లు నా అకౌంట్‌లో పడితే పొరపాటున అలా జరిగిందేమో అని బ్యాంక్‌కు వెళ్తే అవి నీ డబ్బులే ఎల్.ఐ.సి. నుండి వచ్చినవి అని బ్యాంక్ వారు చెప్పారు. మరియు మేము మా ఆఫీస్‌లో నెలకు కొంత ధనం జమ చేస్తుంటాము అది 20,000/- రూపాయలు అకౌంట్‌లో పడింది. ఆ తర్వాత 50,000/-రూపాయలు వచ్చి పడినవి. 2015వ సంవత్సరములో దేవుడు మాకు ఒక ఇల్లు ఇచ్చాడు. అయితే దానికి రోడ్డు, డ్రైనేజి సౌకర్యము కొరకు డబ్బు చెల్లించవలసివచ్చినప్పుడు ఎక్కడా వెత్తుక్కోకుండ ఈ డబ్బు రావడంవలన ఆ ఇంటిపనులకొరకు ఈ డబ్బు సహాయపడింది. ఎక్కడా అప్పు చేయకుండా డబ్బుకొరకు ఏ ఇబ్బంది పడకుండా ప్రభువు కృపచూపాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**14. లీల, విద్యానగర్:** నేను మొదటిసారి యు.పి.ఎఫ్. కు వచ్చినప్పుడు చాలా బాధతో వచ్చాను. దేవుడు నన్ను ఇక్కడ ఆధ్యాత్మికంగా, కుటుంబముగా అన్నిరీతుల ఆశీర్వదించి ఎంతో దీవించాడు నాకు 2015లో వివాహమైంది. అమ్మగారు గర్భఫలముకోసం ప్రార్థించిన తర్వాత దేవుడు నా గర్భము తెరచి బి.పి. ఎక్కువున్నా అమ్మగారు, సంఘము ప్రార్థనలవలన నార్మల్ డెలివరీ అనుగ్రహించాడు. అయితే పెద్ద బాబు విజయ్ మాథ్యూ వయస్సు 6 నెలలు ఉన్నప్పుడే మరల గర్భము దాల్చాను. నేను గర్భము దాల్చాక, 4 అక్టోబర్ 2017 న నాకు నొప్పులు వస్తే హాస్పిటల్‌కు వెళ్లాను. ఇవి డెలివరీ నొప్పులు కావు తర్వాత రమ్మన్నారు. నాకు వారం రోజుల నుండి నొప్పులు వస్తున్నాయి. వారేమో బాగా నొప్పులు వస్తే రా అంటున్నారు. చెకప్ తర్వాత నొప్పులు అలాగే వస్తుంటే అడ్మిట్ అయ్యాను. వారు 6.10.17 డెలివరీ తేది ఇచ్చారు. వారు నీకు ఇంకా డేట్ ఉంది అన్నారు. నాకేమో 4.10.17 రాత్రంతా నొప్పులు వస్తున్నాయి. అవస్థపడుతున్నాను. 5.10.17న తెల్లవారుజాము ఉ॥ 6.30 ని॥ల సమయంలో యు.పి.ఎఫ్. మందిరానికి ఫోన్ చేసి ప్రార్థన చేయించుకొన్నాను. దేవుడు కృపచూపాడు. 5 నిమిషాల్లో నార్మల్ డెలివరీ అయ్యింది. అస్సలు డెలివరీ అవ్వడు రేపే అవుతుంది అన్నారు కాని అమ్మగారు, సంఘం ప్రార్థన ద్వారా దేవుడు మరొక మగబిడ్డను అనుగ్రహించాడు. అమ్మగారు 7.1.18న బాబుకు మనోజ్ డానియేల్ అని నామకరణం చేశారు. దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**15. రూత్ నిశ్చల, కాచిగూడ:** మా కుమారుడు సముద్రాల జాయ్ ప్రణీత్ 2 సంవత్సరాల క్రితం ఎం.ఎస్. చేయుటకు యు.ఎస్. వెళ్లినప్పుడు యు.పి.ఎఫ్. మందిరంలో చాలా ప్రార్థనలు చేయించాను. కుమారుడు అక్కడుంటే మేము అతని మిస్ అవుతానని బాధపడ్డాను గాని సంఘములో ప్రార్థన విన్నపము ఇచ్చినప్పుడు దేవుడు అతని క్రమక్రమంగా ఆశీర్వదించాడు. సమయం ఎలా గడిచిపోయిందో తెలియదు. కాలేజీలో దేవుడు అతనికి మంచి పేరు ఇచ్చాడు. మొదటి సంవత్సరములో కాలేజి టాపర్. అతని హార్డ్ వర్క్, టాలెంట్ అందరికి తెలిసిపోయింది. ప్రొఫెసర్లు అతనికి సహాయం చేశారు. 2వ సంవత్సరంలో ఇంటర్న్‌షిప్, క్యాంపస్ జాబ్ దొరకలేదు. బయట ఉద్యోగం చాలా కష్టము. ఏదీ రాలేదని బాధపడుతుంటే నేను ప్రార్థించా, సంఘంలో ప్రార్థన చేయించా. అప్పుడు రెండు ఇంటర్న్‌షిప్స్ వచ్చినవి. ఏదీ డిస్ట్రబ్ కాకుండా ఇంటర్న్‌షిప్స్ చేసికోగలిగాడు. కాలేజి ప్రొఫెసర్స్ సంతోషపడి అతన్ని వాటిలో పెట్టేసుకున్నారు. ప్రార్థిస్తే అతను ఆశించిన మరో మంచి ఇంటర్న్‌షిప్ వచ్చింది. ప్రొఫెసర్లు అతని అభివృద్ధి కొరకు అక్కడికి పంపారు. కాని రాను, పోను 8½ గంటల సమయం పడుతుంది. ఆ విషయమై ప్రార్థించినప్పుడు దేవుడు అద్భుతమైన ఏర్పాటు చేశాడు. ఉద్యోగస్థలానికి గంటలో ప్రయాణించేంత దూరంలో మా చిన్నమ్మ ఉంటుంది. వారు సంతోషించి అతన్ని తమయొద్ద చేర్చుకొనుటకు ఒప్పుకున్నారు. 3 నెలల తరువాత ఇంటర్న్‌షిప్ అవ్వకముందే మా అబ్బాయికి కంపెనీవారు ఉద్యోగం ఇచ్చారు. మంచి పే ప్యాకేజి (జీతం). అయితే అక్కడివారు కొందరు ఇది మా డిపార్ట్‌మెంట్. అతనికి ఎందుకు ఉద్యోగం ఇచ్చారని గొడవ చేశారు. ఆ కంపెనీలో ఇండియన్స్‌ని తీసికోరు. తీసికుంటే వారు కోర్టుకు అధికంగా టాక్స్ చెల్లించాలి. ఎందుకంటే గ్రీన్‌కార్డ్ హోల్డర్, అక్కడి సిటిజన్ కాని వారిని వారు తీసికోరు. అయితే దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదని నేను ప్రార్థించాను. అందులోనే పనిచేసే కొందరు గొడవ చేస్తున్నారు. పరిస్థితి చాలా కన్‌ఫ్యూజన్‌గా ఉంది. నేను 3' డిసెంబర్ 2017 నుండి 23 డిసెంబర్ 2017 వరకు యు.పి.ఎఫ్.లో జరిగిన 21 రోజుల ప్రార్థనలో ఉపవసించి ప్రార్థించాను. అమ్మగారు ఎల్లప్పుడు తల్లి తమ పిల్లలకొరకు ప్రార్థించాలి; తల్లి ప్రార్థన వ్యర్థం కాదని చెప్పే మాటలు నేను అనుసరించాను. చేసి చూశాను. మధ్యరాత్రి ఎప్పుడు మెలకువ వస్తే అప్పుడు లేచి ప్రార్థించాను. దేవుడు గొప్ప కార్యం చేశాడు. 2 నెలల్లోనే అదే కంపెనీలో మా అబ్బాయిని మేనేజర్‌గా ప్రమోట్ చేశారు. అందరు సంతోషంగా ఉన్నారు. అమ్మగారు చెప్పినట్లు ప్రార్థించుటవలన మా ఇద్దరు పిల్లలు మంచి బాధ్యతయుతంగా తయారయ్యారు. మా కుమారుని హెచ్చించి మంచి స్థానంలో ఉంచిన దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి, సంఘానికి నా వందనములు.

**16. ఈ. కిషోర్, పద్మరావ్ నగర్:** 11 సంవత్సరాల క్రితం నేను కిడ్నీ ప్రాబ్లమ్ ఇతర సమస్యలతో డాక్టరు దగ్గరకు వెళ్తే లివర్‌కూడా పాడైంది, అడ్మిట్ అవ్వమన్నారు. ఈ రోగం బాగుకాదు, చనిపోతావన్నారు. చివరికి వైద్యులు హోప్ లేదని చేతులెత్తేశారు. తెల్ల బట్టలో చుట్టి పంపించేశారు. కదలికలు లేవు మూత్రము, మల విసర్జన అవడం లేదు. మరణానికి అతి సమీపంలో ఉన్నాను. అప్పుడు మా అమ్మ, అమ్మగారి దగ్గరికి వచ్చి ఏడిస్తే అమ్మగారు ప్రార్థించారు. దేవుడు నన్ను అద్భుతముగా స్వస్థపరచి సజీవుల లెక్కలో ఉంచాడు. 21 రోజులకు నేను లేచి తిరిగాను. నా అనారోగ్యత చాలా పెద్దది. కాని దేవుని కృపనుబట్టి నా సమస్య తగ్గిపోతూ ఉంది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**17. లూదియా, శివం రోడ్, నల్లకుంట:** మా కుమారుడు ఒక యాజమాని దగ్గర పని చేస్తాడు. అయితే ఆ యజమాని 27.12.17 బుధవారం యాక్సిడెంట్‌కు గురయ్యాడు. చెవులు, ముక్కులోనుండి రక్తం వస్తు చాలా తీవ్రంగా గాయపడ్డాడు. డాక్టరు లాభము లేదు తీసికెళ్ళండని అన్నారు. మేము రాత్రంతా ఉపవాస ప్రార్థన చేశాము. యు.పి.ఎఫ్.లో శుక్రవారము (29.12.17)న ఉపవాస ప్రార్థనలో ప్రార్థన విన్నపము ఇచ్చాము. సంఘమంతా కలసి అతనికొరకు ప్రార్థించారు. దేవుడు అతన్ని బాగుచేసి సజీవుల లెక్కలో ఉంచాడు. ఇప్పుడు డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చాడు. ప్రార్థన ఆలకించిన దేవునికి స్తోత్రములు. ఇప్పుడు అతని ఇంటివారు దేవునిపై నమ్మిక చూపుతున్నారు. అమ్మగారికి, సంఘమునకు వందనములు.

**18. ఆంథోనమ్మ, రాంనగర్:** మాకు ఐదుగురు అమ్మాయిలు. 30.09.17న మా రెండవ అమ్మాయి నాన్సి వివాహవిషయమై యు.పి.ఎఫ్. మందిరానికి వచ్చి ప్రార్థించాను. సంఘము ప్రార్థన చేశారు. అప్పుడు మా వద్ద ఒక్కపైస కూడ లేదు. కాని దేవుడు మా సంఘ ప్రార్థన విని అద్భుతముగా సహాయము అందించాడు. దేవుడు 27.10.17 శుక్రవారమున పెద్ద ఫంక్షన్‌హాల్‌లో మా కుమార్తె వివాహము ఎంతో ఘనంగా జరిగించాడు. మా కుమార్తెకు కుటుంబము కలుగజేసి ఆశీర్వదించిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి సంఘమునకు మా వందనములు.

**19. పాల్:** నా జీవితంలో ప్రాముఖ్యమైన రోల్ ప్లే చేసింది ఎవరు అంటే జాయ్‌చెరియన్ అమ్మగారని చెబుతాను. దేవుడు నన్ను తన సేవకొరకు ఎప్పుడో పిలిచాడు. కాని నేను కొన్ని కారణాలనుబట్టి ఆలస్యం చేశాను. ఆ సమయంలో మా సహోదరికి బాగోలేక అనారోగ్య సమస్యలు వచ్చి చాలా కాలం కోమాలో ఉంది. ఆమె విషయమై ప్రార్థన చేయించుటకు నేను మా నాన్నగారు జోబ్‌తో అమ్మగారి దగ్గరికి వచ్చాను. ఆ రోజే మొదటిరోజు నా జీవితంలో అమ్మగారిని కలవడం. అప్పుడు యు.పి.ఎఫ్.లో 40 రోజులు ఉదయకాల ప్రార్థనలు (సిలువ ధ్యానములు) జరుగుతున్నాయి. నేను అమ్మగారి దగ్గరికి వస్తున్నప్పుడు అమ్మగారు కుర్చీలో కూర్చొని ఉన్నారు. సంతోషముతో 'దేవుడు నాకు ఇలాంటి సంతోషం కొన్ని సమయాల్లోనే ఇస్తాడు. నిన్ను చూస్తే నాకు చాలా సంతోషం అనిపిస్తుంది. దేవుడు నిన్ను సేవకు పిలిచాడు కాదా' అని అడిగారు. అవును

గాని నేను ఆలస్యం చేస్తున్నాను అన్నాను. అమ్మగారు – దేవుడు నీకు సేవా పిలుపు కన్ఫాం చేస్తున్నాడు. ఆలస్యం చేయకు నిశ్చయము చేసికొని ముందుకు వెళ్లు అన్నారు. మా నాన్న గారు కూడా నా పట్ల దేవునికి ఉన్న సేవా పిలుపును కన్ఫాం చేసికున్నాడు. అమ్మగారు మాకొరకు మా సహోదరికొరకు ప్రార్థించారు. వెంటనే నేను బైబిల్ కాలేజిలో చేరి దేవుని పరిచర్య చేస్తున్నాను. దేవుడు నన్ను వివిధ రీతులుగా యౌవనస్థుల మధ్య ప్రపంచంలోని పలుచోట్ల వాడుకోనుచున్నాడు. దేవునికే మహిమ ఘనత కలుగును గాక.

మరో ముఖ్య విషయం ఏమంటే, అమ్మగారు నా వివాహవిషయం గూర్చి చాలా ప్రార్థించారు. దేవుడు అమ్మగారికి తలంపు ఇచ్చి 'ఆన్సీలా నీకు మ్యాచ్ అవుతుంది' అని కాల్ చేసి చెప్పారు. దానికి 2 సంవత్సరాల కాలం పట్టింది గాని నేను అద్భుతమైన వ్యక్తి ఆన్సీలాని నా భార్యగా కలిగి ఆశీర్వదింప బడ్డాను.

**ఆన్సీలా :** ఈ సమయం నా హృదయం దేవునియెడల కృతజ్ఞతతో నిండి ఉంది. నేను యు.పి.ఎఫ్. బ్రాండ్ అంటాను. నా చిన్నప్పటినుండి (6,7వ తరగతి చదువుచున్నప్పటి నుండి) యు.పి.ఎఫ్.కు వస్తూ క్యాథలిక్‌గా ఉన్నాను. నేను 12 సంవత్సరాలుగా కరిస్మాటిక్ వరల్డ్ రిట్రీట్ సెంటర్‌లో పని చేస్తూ ఇంగ్లీష్, తెలుగు రిట్రీట్స్ ఎన్నో జరిపించాను. నేను తమిళ అమ్మాయిని. కాని యు.పి.ఎఫ్. నాకు తెలుగు నేర్పింది. అమ్మగారు మలయాళీ అయి ఉండి స్పష్టంగా తెలుగులో వాక్యం చెబుతూ సేవ చేస్తుంటే దేవుడు నాకు తెలుగు ఇస్తాడని రోషంతో ప్రార్థించి అమ్మగారి క్యాసెట్స్ వింటూ నేర్చుకొని చక్కగా మాట్లాడుతున్నాను. దేవుడు పరిచర్యలో యౌవనస్థుల మధ్య, పలుచోట్ల పని చేసే అనుభవం ఇచ్చాడు. అమ్మగారు నాకొరకు చాలా ప్రార్థించారు. దేవుడు సరియైన సమయంలో ప్రతిదీ చక్కగా చేస్తాడు. అమ్మగారు నాకు ఆత్మీయ తల్లి. నీవు లోకంలో ఉన్నావుకాని దేవునికొరకు నీవు ప్రత్యేకంగా ఉంటావు అనేవారు. నా జన్మదినాన ఎప్పుడూ ప్రార్థించి నీవు గొప్ప సేవకురాలివి అవబోతున్నావని ప్రార్థించి డ్రస్ బహుకరించేవారు. నేను తిరిగి జన్మించి నేషనల్ ఉమెన్ మూవ్‌మెంట్, నేషనల్ ప్రేయర్ మూవ్‌మెంట్‌లో పనిచేస్తున్నాను.

మరో ప్రాముఖ్యమైన విషయమేమంటే అమ్మగారు ఆత్మీయంగా తల్లియే కాక నా జీవితము సెటిల్ కావాలని ప్రార్థించేవారు ఆలోచించేవారు. ఒకరోజు ఉదయం ఆలోచిస్తుంటే ఆన్సీలాకు సేవ, పరిచర్య కావాలి గదా అని మా ఇద్దరి ప్రొఫైల్స్ ప్రక్కప్రక్కన పెట్టి చూసి ఇరువురికి పంపించారు. నేను దేవుని ఎలా అడిగానో అలా అనుగ్రహించాడు. ఆస్తి, అంతస్తు ఏమీ వద్దు, దైవసేవకుడైతే చాలు ఇంతకన్నా ఎక్కువ ఏమీ వద్దు. అవే అన్నీ వెంటవస్తాయి అని ప్రార్థించా, అదే ఆత్మీయతల్లి నేర్పించింది. దేవుడు నేను అడిగినదానికన్నా ఊహించినదానికన్నా ఎక్కువగా ఇచ్చాడు. పాల్‌గారితో నా వివాహం జరిగింది. ఇప్పుడు నా చుట్టూ దేవుని సేవకులే ఉంటారు. దేవునికి స్తోత్రములు. మా కొరకు ప్రార్థించి ప్రోత్సహించిన అమ్మగారికి మా నిండు వందనములు. మేమిద్దరం కలిసి దేవుని సేవించాలని ప్రార్థించ మనవి.

**20. సుమిత్ర అశోక్, ఓల్డ్ అల్వాల్:** మేము యు.పి.ఎఫ్.కి వచ్చి కుటుంబంలో, వ్యక్తిగత జీవితంలో అనేక మేళ్లు పొందాము. అమ్మగారు 5.12.17 నాడు సంగారెడ్డిలోని కంఫర్డ్ ఇన్ క్రైస్ట్ మినిస్ట్రీలో వాక్యపరిచర్య చేశారు.యు.పి.ఎఫ్. సంఘ సభ్యులు అందులో పాల్గొన్నారు. నేనూ పాల్గొని దీవింపబడ్డాను. ఆ రోజు 2,500/- రూ॥లు దేవునికి కానుకగా సమర్పించాను. అలా చేసిన 2వ రోజే 5,000/-రూ॥ల జీతము పెరిగింది. దేవునికి స్తోత్రము మరియు మా కుమారుడు సాయి నరేష్ మానసికంగా బాగోలేక చాలా అసమాధానం, అల్లరి కలుగజేసేవాడు. నేను అమ్మగారికి, యు.పి.ఎఫ్. సంఘానికి అనేకసార్లు ప్రార్థన విన్నపములు తెలియజేసి ప్రార్థన చేయించుకొన్నాను. 3.12.17 నుండి 23.12.17 వరకు యు.పి.ఎఫ్. 21 రోజుల ఉపవాస ప్రార్థనల్లో పాల్గొని ప్రార్థించాము. దేవుడు అద్భుతమైన విడుదల ఇచ్చాడు. అతని అనారోగ్యం బాగు చేశాడు. దేవునికి కృతజ్ఞతలు. అమ్మగారికి సంఘానికి మా వందనములు.

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ☞ ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
- ☞ ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ – 500 044.
- ☞ ప్రతి ఆదివారము **"సండే స్కూల్"** ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. మరియు సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ☞ ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ☞ ప్రతి సోమవారము **"మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్"** సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ☞ ప్రతి సోమవారము **"తల్లుల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ☞ ప్రతి మంగళవారము **"ప్రార్థన కూడిక"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ☞ ప్రతి గురువారము **"ప్రత్యేక విజ్ఞాపన ప్రార్థన & యౌవన స్త్రీల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు
- ☞ ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగులకొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ☞ ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** మ॥ 2.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు. **"యౌవన పురుషుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ☞ ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.యు.పి.ఎఫ్. రాంనగర్‌లో
- ☞ ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారము మూడు రోజులు **"ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు, ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు, సా॥ 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో జరుగును.
- ☞ ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి పార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- ☞ అవసరతల చొప్పున **గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు** జరుపబడును.

# పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జీ అదనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **మీ హృదయము కలవరపడనియ్యకుడి (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మాణములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసురాలైన తల్లి (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుని యొద్దనుండి ఒక మాట (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రైస్తవ కుటుంబము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు - పరిశుద్ధత, పరిశుభ్రత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఈ నది ఎక్కడ పారును... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పక్షిరాజు విశ్వాసి (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III**<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV**<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V**<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI**<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII**<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII**<br>701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - III** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 150/-** |
| **"జీవపు మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 20/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.10/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు&హింది) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నూతర సంవత్సర క్యాలెండరు"** (తెలుగు మరియు ఇంగ్లీషు) | **వెల రూ. 60/-** |

**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." - యోహాను 14:14**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 28 ఫిబ్రవరి 2018 (బుధవారం)**
**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**
# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు: ______________________

Address
చిరునామా : ______________________

______________________

______________________ PIN : | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు : ______________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ........................................... Signature

**ప్రార్థించండి! ప్రకటన పాల్గొనండి!**

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్-20.**
**ఫోన్ : 040-27624030/31, 29704032**

**ప్రతి ఆదివారము**
**ఉదయకాల ఆరాధన**
**ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు**
స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
మరియు
**సాయంకాల ఆరాధనలు**
**ఇంగ్లీష్ : సా॥ 4 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు**
**తెలుగు: సా॥ 6 గం॥ల నుండి రాత్రి గం॥ 8-30 ని॥ల వరకు**
స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

## "జీవపు మాటలు"

**కల్వరి** ఛానెల్‌లో
**ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు**

**రక్షణ** ఛానెల్‌లో
**ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు**

**శుభవార్త** ఛానెల్‌లో
**ప్రతి రోజు సోమ నుండి శుక్రవారము వరకు ఉ॥ 8.00 గం॥లకు**
**ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు**
**ప్రతి శనివారము మ॥ 12.00 గం॥లకు**

**గాస్పెల్** ఛానెల్‌లో
**ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు**

**ఆరాధన** ఛానెల్‌లో
**ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు**

**ప్రేమసాక్షి** ఛానెల్‌లో
**ప్రతి రోజు ఉ॥ 8.30 ని॥లకు మరియు**
**రాత్రి 8.00 గం॥లకు**

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు**
**ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి,**
**మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20.**
**ఫోన్ : 040-27624030 / 31, 29704032**

***VISIT US AT :***
***Email : joycherian@hotmail.com,***
**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,**
**# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,**
**Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**
Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with the Win2PDF “print to PDF” printer available at
http://www.win2pdf.com

This version of Win2PDF 10 is for evaluation and non-commercial use only.

This page will not be added after purchasing Win2PDF.

http://www.win2pdf.com/purchase/